


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 16TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 170 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 170 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం





## పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ



-సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
-ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
-పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
-అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబరు15 :** వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ

## వృత్తి కాలేజీల బంద్

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన
సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబరు15 :** ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశృాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్

## బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం
కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక



## భూముల అమ్మకం..ఆదాయ మార్గాలపై దృష్టి

రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో పరేషాన్
ఆదాయం సమకూర్చే రంగాలపై ప్రత్యేక ఫోకస్



## గిరిజన ఆచారాల మేరకే మేడారం అభివృద్ది

పూజారుల సూచనలతోనే పనులు
విమర్శకులు హద్దులు మీరొద్దన్న సీతక్క



**ములుగు,సెప్టెంబర్ 15:** పగిడిద్దరాజు, గోవిందరాజు వంశస్తుల ఆచారాలు, సంప్రదాయాల ప్రకారమే మేడారం సమ్మక్క- సారలమ్మ ఆలయ నిర్మాణ పనులు ఉంటాయని మంత్రి సీతక్క తెలిపారు. వెయ్యేళ్ల చరిత్ర గల మేడారం దేవాలయ విశిష్టత మరో వెయ్యేళ్లపాటు- వెలుగొందేలా

## నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు వరదలు

కొట్టుకుపోయిన ఇద్దరికి 5లక్షల చొప్పునపరిహారం
నగరంలో అనేక చోట్ల ఇలాంటి కబ్జాల వల్లనే ప్రమాదాలు
మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన




## చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులవు

సింగిల్ విండో ద్వారా అనుమతుకు వెబ్‌సైట్
చిత్రప్రముఖులతో దిల్‌రాజ్ సమీక్ష

**హైదరాబాద్,సెప్టెంబర్ 15:** తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణల కు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు



## అమెరికాను సురక్షితం చేయడమే లక్ష్యం



# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు– అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి –టె–ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ–వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు–, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు–ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు,
సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,సెప్టెంబరు15 : అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ ప్రక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ ప్రక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ ప్రక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ ప్రక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్‌ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు– పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని
అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

### గిరిజన ఆచారాల మేరకే మేడారం

# అభివృద్ధి

అభివృద్ధి పనులు చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ మేరకు మేడారం కీర్తి, గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసేలా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మేడారంలో పర్యటించి సమ్మక్క–సారలమ్మ జాతర నిర్వహణ, అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి విషయానికి కొస్తే డిజైన్ రూపకల్పనలో ఎవరి ప్రమేయం ఉండదు. పూజారులు, స్థానికుల అభిప్రాయం మేరకే డిజైన్లు రూపొందిస్తాం. పూజారుల ఆలోచనల మేరకే ఆయన అభివృద్ధికి అడుగులు వేస్తాం. సమ్మక్క–సారలమ్మ తల్లులపై సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో నమ్మకం ఉంది. తల్లుల దీవెనలతో ఇక్కడి నుంచి పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వచ్చినట్టు– ముఖ్యమంత్రి ఎన్నోసార్లు చెప్పారు. భక్తులకు మరింత సులభంగా తల్లుల దర్శన భాగ్యం కల్పించేందుకు పూజారుల సూచన మేరకు గుడి విస్తీర్ణాన్ని పెంచుతున్నామని వివరించారు. యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టి మహాజాతర లోపు నిర్మాణాలు పూర్తి చేస్తాం. ఆదివాసీ జాతి బిడ్డగా నేను, సమ్మక్క–సారలమ్మ తల్లుల భక్తుడిగా సీఎం రేవంత్ ప్రత్యేకంగా దృష్టి సారించి మేడారం గుడిని అభివృద్ధి చేస్తున్నాం. మేడారంలో భక్తులకు తల్లుల దర్శనంతోపాటు–, వారి త్యాగాల చరిత్రను తెలియచెప్పేలా ఏర్పాట్లు– చేస్తున్నాం. త్వరలోనే మేడారంలో రేవంత్ రెడ్డి పర్యటించి అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. పూజారులు చెప్పినట్లే నడుచుకుంటున్నాం. ఎక్కడా బయట వ్యక్తుల ప్రమేయం ఉండదు. తప్పుడు ప్రచారం చేస్తే తల్లుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని విమర్శకులను హెచ్చరించారు.

# భూముల అమ్మకం..ఆదాయ మార్గాలపై దృష్టి

## రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో పరేషాన్

## ఆదాయం సమకూర్చే రంగాలపై ప్రత్యేక ఫోకస్

హైదరాబాద్,సెప్టెంబర్15:

రాయదుర్గంలో భూమి అమ్మకానికి ప్రభుత్వం సిద్దమయ్యింది. ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో గుర్తించి అమ్ముకోవడం పరిపాటిగా మారింది. గతంలో కెసిఆర్ ఇలాగే చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. సంక్షేమం పేరిట దుబారాను ఆపితే కొంతయినా భారం తగ్గుతుంది. కానీ అలా చేయకుండా ఉన్న భూములను తెగనమ్ముతున్నారు. కంచగచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో అవి ఆగిపోయాయి. లేకుంటే ఈపాటికే ఫలహారంగా మారేవి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి, అమ్మకాలపైనే దృష్టి సారించారు. ఖర్చులు విపరీతంగా పెరగడం చూస్తున్నాం. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కాలేజీలు మూతపడ్డాయి. ఆరోగ్యశ్రీ చెల్లింపులపైనా విమర్శలు వస్తున్నాయి. అయితే భారంగా మారిన పథకాలపై సమీక్షలు చేయడం లేదు. కేవలం ఆదాయాలను ఎలా పెంచుకోవాలన్న దానిపైపే దృష్టి సారించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే నిధులు అవసరం. దీంతో ఆదాయ వనరులను పెంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ప్రధానంగా కమర్షియ ల్ ట్యాక్స్, ఎక్సైజ్, గనులు, రిజిస్ట్రేషన్ల శాఖలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.. ఆదాయ వనరుల సమీకరణ, లక్ష్యాలపై ఇటీవల కేబినెట్ సబ్ కమిటీ–సమావేశమైంది. లక్ష్య సాధనకు అన్ని శాఖలు పక్కా ప్రణాళికల తో ముందుకు సాగాలని సబ్ కమిటీ– అధికారులకు సూచించింది. ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే పనిలో నిమగ్నమైంది. కెసిఆర్ హయాంలో ఆజామాబాద్, నాచారం, ఉప్పల్ పారిశ్రామిక వాడలను తరలించి అక్కడ ఉన్న భూములను టెండర్ పెట్టాలని చూశారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న జిల్లాల్లో నూతనంగా పారిశ్రామికవాడల ఏర్పాటుకు సర్కారు యోచిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో, పలు ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంది. జిల్లా పరిధిలో హైదరాబాద్– విజయవా(65), హైదరాబాద్–భూపాలపల్లి(163) జాతీయ రహదారులు ఉండటంతో పాటు– సమీపంలోనే రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కూడా అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో రీజనల్ రింగ్‌రోడ్డు వెంట ఇండస్ట్రియల్ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్టు– ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఇప్పటికే జిల్లాలో భువనగిరి, చౌటు–ప్పల్, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో పలు పరిశ్రమలు ఉన్నాయి. జిల్లాలో టీఎస్ ఐ–పాస్ కింద మొత్తం 1,090 పరిశ్రమలు ఉండగా, వీటి ద్వారా 41,270 మంది ఉపాధి పొందుతున్నారు. టీ–ఐడియా, టీ–ప్రైడ్ పథకాల కింద 796యూనిట్లు– మంజూరయ్యాయి. చౌటుప్పల్
మండలం దండుమల్కాపురంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎంఎ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాష్ట్ర ఆదాయాన్ని మెరుగు పరిచేందుకు ప్రభు త్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా అన్ని శాఖలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న ప్రాంతాల్లో ఆదాయం పెంపుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఆయా ప్రాంతాల్లో నగరానికి చేరువలో ఉండటంతో రియల్ ఎస్టేట్‌తో పాటు– ఎక్సైజ్ , వాణిజ్య పన్నులశాఖ ద్వారా సర్కారుకు ఆదాయం సమకూరుతోంది. ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని మరింతగా పెంచేందుకు హైదరాబాద్ సమీపం లో ఉన్న జిల్లాలో పారిశ్రామికాభివృద్ధితో పాటు టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు సన్నద్ధమవుతోంది. జిల్లా కేంద్రాల్లో విలువైన భూములను కాపాడేందుకు కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మైనింగ్‌శాఖ పరిధిలో ఖనిజ సంపదను వెలికితీయడం ద్వారా ఆదాయం సమకూరుతోంది. ఈ శాఖల ద్వారా ప్రభుత్వం మరింత ఆదా య పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులు అధ్యయనం చేస్తున్నారు.



# చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులవు

ప్రత్యేక వెబ్ సైట్ పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్–షాప్ జరిగింది. బేగంపేట్ టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతిలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు– రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు– సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణా లో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్ రాజు అన్నారు. దీనితోపాటు–, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్ లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే సంబంధిత పోలీసు కమీషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్ లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్–సైట్ రూపకల్పన కు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్ర ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

# వృత్తి కాలేజీల బంద్

రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు– స్పష్టంగా తేలినట్టు– తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు– దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## అమెరికాను సురక్షితం చేయడమే లక్ష్యం

వాషింగ్టన్,సెప్టెంబర్15:

అమెరికాను మళ్లీ సురక్షితం చేయడమే తమ లక్ష్యమని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని అన్నారు. అక్రమ వలసలను ఇక ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. డాలస్‌లో భారతీయుడు చంద్ర నాగమల్లయ్యను క్యూబా వలసదారుడు హత్య చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై ఫస్ట్ డిగ్రీ కింద అభియోగాలు నమోదు చేసి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. 'ఇకపై అక్రమ వలసదారులపై మెతకవైఖరి అవలంబించబోమని స్పష్టం చేశారు. 'చంద్ర నాగమల్లయ్య హత్య కేసులో సంచలన విషయాలు నా దృష్టికి వచ్చాయి. డాలస్‌లో మల్లయ్యకు మంచి పేరుంది. అలాంటి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్య, కుమారుడు చూస్తుండగానే ఈ ఘోరం జరిగింది. మా దేశానికి సంబంధం లేని, క్యూబాకు చెందిన అక్రమ వలసదారుడు ఈ దురాగతానికి పాల్పడ్డాడు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికలో పోస్టు పెట్టారు. గతంలో బైడెన్ ప్రభుత్వం అనుసరించిన విధానమే నిందితుడు మార్టినెజ్ అమెరికాలో నివసించేందుకు దోహదపడిందని ట్రంప్ విమర్శించారు. అతడికి నేరచరిత్ర ఉన్నా.. నివాసానికి అనుమతించారని ధ్వజమెత్తారు. 'ఈ వ్యక్తి క్రూరమైన నేరాలకు పాల్పడి గతంలోనే అరెస్టయ్యాడు. చిన్నారిపై లైంగిక దాడి, దొంగతనం తదితర కేసులు అతడిపై నమోదయ్యాయి. అలాంటి వ్యక్తిని బైడెన్
మా గడ్డ మీదకు తీసుకొచ్చారు. ఎందుకంటే క్యూబా ఇలాంటి దుష్టులను తమ దేశంలో ఉంచుకోవాలను కోలేదు. అక్రమ వలసదారులపై ఇక సున్నితంగా వ్యవహరించబోను' అంటూ ట్రంప్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న ఓ మోటెల్‌లో నాగమల్లయ్య హత్యకు గురయ్యారు. క్యూబాకు చెందిన యోర్దానిస్ కోబోస్ మార్టినెజ్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నాగమల్లయ్య తల నరికి మరీ దానికి చెత్తబుట్టలో వేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది.

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

హైదరాబాద్,సెప్టెంబరు15 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం
జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ???పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ– తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు–ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ–ని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు– వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ–ని కూడా పునరుద్దరిస్తున్నట్లు– తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు

# వరదలు

హైదరాబాద్,సెప్టెంబరు15 : భారీ వర్షం నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్‌సాగర్‌లో ఇద్దరు గల్లంతయ్యారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల కబ్జా వల్లే వరద సమయంలో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిర్మాణం కారణంగా నాలాల్లో వరద నీరు అడ్డుపడింది. అప్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్లు తొలగింపునకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ముగ్గురు గల్లంతయ్యారు.. ఇద్దరు మృతిచెందారు. అన్ని సమస్యల పరిష్కారానికీ హైడ్రా కృషిచేస్తుందని తెలిపారు. అఫ్జల్‌సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. గల్లంతైనవారి ఆచూకీ ఇంకా లభించలేదన్నారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయి.. వాటితో అందరికీ ప్రమాదమేనని హెచ్చరించారు. అఫ్జల్‌సాగర్ పరిధిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు– వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన
స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన తాండ్ర శంకర్ తన భూమిలో వేసిన సీసీ రోడ్డు బిల్లు అడ్డుకున్న అధికారుల పై చర్యలు తీసుకుంటూ, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ పంచాయతీరాజ్ కు రాస్తూ విచారణ చేసి రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ సూచించారు ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య తన భూమిని ఇసుక రీచ్ లేదు కు కాంట్రాక్టర్ రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పై తీసుకున్నారని, గడువు ముగిసిందని ప్రస్తుతం తన భూమిలో రెండు వందల లారీల ఇసుక నిల్వ ఉందని, భూమి కౌలు ఇవ్వడం లేదని, తన సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఏడి మైన్స్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సైదం మహేష్ సర్వే నెంబర్ 42 లో గల 20 గుంటల భూమికి అసైన్మెంట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హతను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన



నాగపురి రవి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1034 లో గల నాలుగు ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా తహసిల్దార్ ఓదెల కు రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం

### పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం డిప్యూటీ తహసిల్దార్ కి అందజేత

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :-**

వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్,చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి సి పి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం మరియు.డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు చింతల రాములు ఆధ్వర్యంలో జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ విహెచ్పిఎస్ జిల్లా నాయకురాలు కాలేరు జ్యోతి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన పెన్షన్లు పెంచడం లేదని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపే రెండు వేల పెన్షన్ 4000 మరియు 4000 పెన్షన్ 6000 పెంచుతామని చెప్పి నమ్మపలకి ఈ ప్రజలతో ఓట్లు వేయించుకొని గద్దెను ఎక్కి వీరిని మరిచిందని కాబట్టి తక్షణమే రెండు వేల పెన్షన్ 4000 ఇవ్వాలి మరియు నాలుగువేల పెన్షన్ 6000 అమలు చేయాలని మరియు. వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలు వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ పంచాయితీల నుండి మొదలుకుంటే చట్ట సభల వరకు వికలాంగులకు కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జనాభదమాష ప్రకారం వికలాంగుల వాటా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్,విహెచ్పిఎస్ జిల్లా నాయకులు రాంపల్లి వెంకన్న, మండల నాయకులు శ్రీదేవి, సదయ్య,ఎండి రహమాన్, యాకయ్య,బ్రహ్మం, రమేష్, వితంతువులు,సోమలక్ష్మి, గుండేటి సుగుణ,వల్లదాస్



పుష్పమ్మ,ఈదురు బుచ్చమ్మ,మల్లమ్మ,కొమ్ము ముత్తమ్మ,వృద్ధులు ఎన్ ఎల్లయ్య,కొమ్ము యాకయ్య,కొమ్ము ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :-**

మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం ఇంజినీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ "భారత ఇంజనీరింగ్ రంగానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అపారమైనవి ఆయన కృషి వల్లే అనేక జలవనరుల ప్రాజెక్టులు ఆవిష్కృతమయ్యాయి.దేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలో నడిపించిన విశిష్ట వ్యక్తిత్వం ఆయనది విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కృషి, క్రమశిక్షణ,నిబద్ధతతో ముందుకు సాగాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు.

## 13,14 తేదీలలో కేసముద్రం లో జరిగిన శిక్షణ తరగతులు విజయవంతం పై పేరుపేరునా ధన్యవాదాలు.




**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :-**

ఐ ఎఫ్ టి యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల విజయవంతంకై సహకరించిన కేసముద్రం మిత్రులు శ్రేయోభిలాషులు, వ్యాపార ప్రతినిధులు,వివిధ ఉద్యోగులు,కార్మిక సోదరులు ఈ రెండు రోజుల కార్యక్రమానికి ఆర్థికంగా తమ యొక్క సహకారం తోడ్పాటును అందించిన వారికి మరియు మా యొక్క కార్యక్రమాన్ని ప్రచారం జరిగే విధంగా సహకరించిన ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు మా యొక్క భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ తరపున విప్లవ ధన్యవాదాలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్,శివారపు శ్రీధర్, హెచ్ లింగ్యా,ఏపూరి వీరభద్రం,భూక్యా రాము, ప్రజావాద్ శోభన్,ఎండి జబ్బర్,అల్లి యాకాంబరం, నూకల మురళి,కట్ల నాగరాజు,సజ్జనపు సరస్వతి, పిన్నోజు చంద్రమౌళి, తదితరులు పాల్గొని క్లాస్ లో విజయవంతం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 15: హైదరాబాద్ లో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించే ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో తహసీల్దార్ పణికిషోర్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కొన్నె సతీష్, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పిడి సాంబ. ఇట్టబోయిన వెంకటేష్, చెవ్వ ఉపేందర్, వ డికంటి రమేష్ గందె ప్రదీప్, ముసిపట్ల కిషోర్ కుమార్, పిట్టల మహేష్, బిర్రు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థికి కరాటేలో గోల్డ్ మెడల్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 15:**

హైదరాబాద్లో ఈ నెల 14న జరిగిన ఐకిడో కరాటే ఛాంపియన్ షిప్లో మం డలంలోని వెల్ది మోడల్ స్కూల్లో చదువుతున్న సిద్దార్థ గౌతమ్కు బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ లబించింది. ఇతను గత నాలుగు సంవత్సరాల నుండి స్పార్క్ కాయ్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా సంస్థలోని కోచ్ అనిల్ దగ్గర శిక్షణపొందుతున్నాడు. సిద్దార్థ గౌతమ్ను సోమవారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు గణేష్, రాజు, మల్లం శ్రీధర్, దారం శ్రీను, రవి, రామకృష్ణ స్వామి, వ్యాయమ ఉపాధ్యాయులు రాజయ్య, వాసుదేవ్ అభినందించారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### - తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వెంటనే వికలాంగుల ఆసరా పెన్షన్లు పెంచాలని రిజర్వేషన్ పోరాటం సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రామగిరి తహసిల్దార్ బి సుమన్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి వికలాంగులను ఆదుకోవాలని పాత పెన్షన్లు పెంచి కొత్త పెన్షన్లు అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హె పి సి రాష్ట్ర నాయకులు కన్నం మేఘస్వామి,, మంథని డివిజన్ అధ్యక్షులు లక్కెపురం శ్రీనివాస్, రామగిరి మండల నాయకులు గద్దల సురేష్,, ఐతే ఆనంద్, బొడ్డు రాజబాబు, కొండల్ రేడ్డి,, కొండజు సమ్మయ్య, మార్పిఎస్ మండల్ ఇంచార్జి అగ్గిమల్ల కొమురయ్య మరియు చేయూత ఆసరా పెన్షన్ దార్లు పాలుగోన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో హెూంగార్డ్ ఆత్మహత్య

**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ కమిషనరేట్లో హెూంగార్డుగా పని చేస్తున్న చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికీ చెందిన ముద్దసాని కనుకయ్య(46) అర్థిక పరిస్థితులు బాగా లేక ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు చొప్పదండి పోలీసులు తెలిపారు. చికిత్స నిమితం కరీంనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరళించే క్రమం లో మరణించినట్లు చొప్పదండి పోలీస్ లు తేలిపారు.ఇట్టి విషయం పై మృతుని భార్య పిర్యాదు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి పోలీసులు తెలిపారు.



# సెప్టెంబర్ 19న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -15 అక్షరం న్యూస్**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 19న శుక్రవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడల్ అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు 2022 నుంచి 2025 వరకు సంవత్సరాలలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 19 రోజున సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

## పరిటాల సంతోష్ ఔదార్యం దివ్యాంగుడికి ఆర్థిక చేయూత






**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 15/ అక్షరం న్యూస్/**

యువత డబ్బులు సంపాదించామా కార్లు బంగ్లాలు కొనుక్కున్నామా అంటూ పరుగులు తీస్తున్నారు. కానీ ఈ యువ న్యాయవాది మాత్రం ప్రజాసేవ చేస్తూ నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తున్నాడు. అతనే కాకుండా తన తోటి న్యాయవాదులను కూడా ప్రజాసేవలో పాలు పంచుకునేలా ముందుకు తీసుకెళ్తున్నారు. వివరాల్లోకి వెళ్తే తేగడ గ్రామానికి చెందిన దివ్యాంగుడు మద్ది మనోజ్ కుమార్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కలిగించాలని స్థానిక స్వచ్ఛంద సంస్థ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ తోడ్పటుతో ఆ దివ్యాంగుడి కుటుంబానికి శాశ్వత పరిష్కారానికై కిరాణా దుకాణం మరియు వస్త్ర వ్యాపారం చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించి మంచి మనసును చాటుకున్నాడు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి వి రమణ మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే ప్రజా సేవ చేస్తున్న యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ సేవలు అభినందనీయం మని ఆయన అన్నారు. నిరుపేద కుటుంబాలకు సేవ చేయాలని దృక్పథం అతి పిన్న వయసులోనే రావడం చాలా గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. పరిటాల సంతోష్ కుమార్ చేసిన ఆర్థిక స్వావలంబన కు పలువురు అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో తేగడ గ్రామ పంచాయతీ కార్యదర్శి హాసిని మాజీ సర్పంచ్ అలవాల పార్వతి బోర పెద్దిరెడ్డి ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు గ్రామస్తులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్

**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్/**

వంద అడుగులైన ఒక్క అడుగుతోనే మొదలవుతుందనేది ఎంత నిజమో ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సేవా కార్యక్రమాలు కూడా దినదినాభివృద్ధి చెందుతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. తేగడ గ్రామానికి చెందిన లక్ష్మీ నరసింహ రెడ్డి ప్రోత్సాహంతో కొద్దిమంది మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడుతూ ఆర్థిక అభివృద్ధి సాధించుకోవడం కోసం ఐశ్వర్య మహిళా శక్తి అనే ఒక గ్రూపును స్థాపించుకోవడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఆ గ్రూపు మహిళలు తమకు తాము ఆర్థికంగా నిలదొక్కు కుంటూ గ్రామంలోని చిన్నచిన్న సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి దృష్టిని ఐశ్వర్య మహిళా శక్తి గ్రూపు వైపు మల్లెల చేసింది. దానికి నిదర్శనం నేడు వారు ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలబడటమే. ఆడవారు మీకు జోహార్లు అంటూ ఐశ్వర్య మహిళా శక్తి చేసిన మంచి పనికి పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. మహిళలు కుటుంబాన్ని చూసుకుంటూనే సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావడం చాలా సంతోషించదగ్గ విషయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు ఇలాగే కొనసాగించాలని ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ ను ప్రోత్సహిస్తూ పాకలపాటి సత్యనారాయణ రాజు ఐదు రూపాయలను గ్రూపు సభ్యులకు అందించి వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఆడవాళ్లు తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని దానికి నిదర్శనమే ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ అని పలువురు అభినందనలు తెలియజేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సిఓ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని, ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జెఏసి తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పిఓ ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని, తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనల నుండి అర్జీలు స్వీకరించిన పిఓ



**భద్రాచలం సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**

గిరిజన దర్బార్ లో ఉద్యోగాల కొరకు ఎవరు దరఖాస్తుల పెట్టుకోరాదని స్వయం ఉపాధి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే అర్హులైన గిరిజనులు అర్జీలు సమర్పించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో ఎక్కువ శాతం పోడు భూముల పట్టాల ఆన్లైన్ చేయించుట కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, నూతన చేపల సొసైటీ ఏర్పాటు కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనా దారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో సౌర జల విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుటకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం గా పనిచేయుటకు ఉద్యోగ భృతి ఇప్పించుట కొరకు, ఈఎంఆర్ఎస్ పాఠశాలలో సీట్లు ఇప్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని, గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్లో పొందుపరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. చర్ల మండలం మొగళ్ళపల్లి గ్రామానికి చెందిన సులోచన మరియు మహిళలు నూతన ఇసుక సొసైటీ ఏర్పాటు కొరకు, ములకలపల్లి మండలం పాత జెండాల పాడు గ్రామానికి చెందిన రమేష్ తమ పొలములో సోలార్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం ఆజుబాక గ్రామానికి చెందిన రాజేశ్వరి తమ భూములు సమస్యలు పరిష్కరించుట కొరకు, బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన భూక్య రమేష్ తమ గ్రామంలో కరెంటు స్తంభాలు కనెక్షన్ ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం సకినాల వారి పల్లె గ్రామానికి చెందిన సాయి బద్రు తమ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు, ఇల్లందు మండలం రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించుట కొరకు, ఎంకూరు మండలం మునియా తండా గ్రామానికి చెందిన వీరన్న మరియు గ్రామస్తులు పోడు పట్టాలు ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం బాలాజీ గూడెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గురుకులం కళాశాలలో సీటు ఇప్పించుట కొరకు దరఖాస్తులు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ సత్యానందం, ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, పివిటిజి అధికారి రాజారావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈ నారాయణ రావు, డిటి ఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఎన్టీఆర్ డిటీ నాగేశ్వరరావు, హెచ్ఈఓ లింగా నాయక్, వివిధ విభాగాలకు చెందిన మోహన్, చలపతి, ముత్తయ్య స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

**టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన**

**భారీగా హాజరైన విలేకరులు**

**మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు**



**ఖమ్మం, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**

జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కావాలని, దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు. ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు. నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావుతో పాటు ఆ ఛానల్ కెమెరామెన్, మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని జిల్లా పరిషత్ (అంబేద్కర్) సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, శాటిలైట్ చానళ్లకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, కేబుల్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కలవకొలను హరీష్, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్టివి జిల్లా ఇన్చార్జి ఉదయ్, శేఖర్, టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, సంతోష్, కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, వెంకటకృష్ణ, జీవన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్, మహేందర్, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు శ్రీధర్, నారాయణ, సత్యనారాయణ, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు, ప్రజా జ్యోతి పత్రిక జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్ మండల విలేకరులు పురేటి శ్రీనివాస్, జీనుగు వెంకటరత్నం, దుబ్బాక శ్రీనివాస్, పోయిన బోయిన శ్రీను కొత్తపల్లి నాగబాబు, బిక్షం, నంద్యాల ఎలమంచిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారంలో యువకుడు ఆత్మహత్య

**మెదక్, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**



తూప్రాన్ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు. మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లికి చెందిన నరేశ్ చారి అలియాస్ నితిన్ (22) కుటుంబం గత కొంతకాలంగా తూప్రాన్ పట్టణంలో నివాసముంటుంది. ప్రేమ విషయంలో మనస్తాపానికి గురైన నరేశ్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# ఐటీసీ సేవలు ప్రశంసనీయం

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐటీసీ టాయిలెట్స్ ఏర్పాటు**






**భద్రాచలం, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**

ఐటీసీ సేవలు ప్రశంస నీయమని భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. భద్రాచలం అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐటిసి రూ.44 లక్షల అంచనా వ్యయంతో బాలురకు బాలికలకు విడివిడిగా టాయిలెట్స్ నిర్మాణం చేపట్టారు. ఐటీడీఏ పీఓ బి.రాహుల్, ఐటీసీ పిఎస్పీడీ జనరల్ మేనేజర్ పి శ్యామ్ కిరణ్, ఐటీసీ డిజిఎం చెంగల్ రావుతో కలిసి ఎమ్మెల్యే సోమవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఐటిసి విద్యాపరంగా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.జాన్ మిల్టన్, ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా. వి.కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, సహాయ కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యల పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**హైవే నిర్మాణ పనులను రైతులు అడ్డుకోవద్దు**

**గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సత్తుపల్లి ఎమ్మెల్యేతో కలిసి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**

గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించిన రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సంబంధిత వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే సూచనల మేరకు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హై వే కు సంబంధించి రైతుల సమస్యలను నోట్ చేసుకోవడం జరిగిందని, జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు డిమాండ్ ను జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని, హైవే వద్ద ఉన్న డ్రెయిన్స్ సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. భూ సేకరణ సంబంధించి రేట్ ను తన పరిధి మేరకు ఆర్బిట్రేషన్ లో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు అన్యాయం చేయాలని ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, జాతీయ రహదారి రావడం వల్ల మన భూముల విలువ పెరుగుతుందని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను ధర్నాలతో అడ్డుకోవద్దని కలెక్టర్ కోరారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిబంధనల మేరకు న్యాయం చేసేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న 40 కి.మీ. కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే కు తప్పనిసరిగా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు ఉండాలని, లేని పక్షంలో రైతులకు చాలా ఇబ్బందులు వస్తాయని, వరదల సమయంలో నీరు పొలాలకు వెళ్లడం వల్ల ఆర్థికంగా కూడా రైతులు నష్టపోతారని, వీరికి తగిన న్యాయం చేయాలని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు వేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా చేయాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో రోడ్ల విధ్వంసం జరిగిందని అక్కడ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ వల్ల రైతులకు వ్యవసాయం చేయడం సాధ్యం కావడం లేదని, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని అన్నారు. హైవే నిర్మాణ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సర్వీస్ రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హై వే పి.డి. దివ్య, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడే కడియంకు రాజకీయంగా సమాధి చేయాలి

**రేవంత్ రెడ్డికి శఠగోపం పెట్టడం ఖాయం**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 15:**



నీతి నిజాయితీ గురించే మాట్లాడే ఎమ్మెల్యే కడియం శ్రీహరి..తన నిజాయితీపై నమ్మకం ఉంటే తక్షణమే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలు, సాగు నీటి ఇబ్బందులతో పాటు ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మండలంలో చేపట్టిన పాదయాత్రను మండలంలోని కుర్చపల్లి గ్రామంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, ధాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డితో పాటు వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ టికెట్టు ఎమ్మెల్యేగా ఎన్నికయిన కడియం శ్రీహరి తన స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ లో చేరి, నియోజక వర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరానని చెప్పుకోవడం ఎంత వరకు సమంజనమో ప్రజలే గుర్తించాలని అన్నారు. వెన్ను పోటు రాజకీయాలకు కేరాఫ్ గా నిలుస్తున్న కడియం శ్రీహరి టీడీపీలో ఉండగా అటు ఎన్టీఆర్ కు ఇటు చంద్రబాబు నాయుడుకు వెన్ను పోటు పొడిచి బీఆర్ఎస్ లో చేరాడని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ లో చేరిన కడియంకు కేసీఆర్ ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవితో పాటు ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టి సముచిత స్థానం కల్పించినప్పటికీ కేసీఆర్ కు వెన్నుపాటు పొడిచి కాంగ్రెస్ లో చేరి రేవంత్ రెడ్డి పక్కన చేరాడని, రేవంత్ రెడ్డికి ఎప్పుడు వెన్నుపోటు పొడిని రాజకీయ పదవుల కోసం మరో పార్టీలో చేదానికి సైతం వెనుకాడడని అన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడుతున్న కడియం శ్రీహదిని త్వరలోనే రాజకీయ చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కుర్చపల్లిలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య ఎలాంటి. అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండ పోలీసులు ఎస్ఐ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు కార్యక్రమంలో నాయకులు వై, కుమార్ గౌడ్, ముసి పట్ల విజయ్, ఆకుల కుమార్, సేవెల్లి సంపత్, కందుకూరి ప్రభాకర్, గూడ కిరణ్, బాల్దే సిద్ధులు, గవాని నాగేశ్వర్, కావటి రాజయ్య, ముప్పిడి శ్రీను, నానాజీ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు





# జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత




**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :**

-పిహెచ్సి పరిధి మార్చాలని జిల్లా వైద్యాధికారి బి .రవి రాథోడ్ కి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల పరిధిలోని ఇనుగుర్తి మండల కేంద్రంలోని పిహెచ్సి పరిధిలో కొనసాగుతున్న కల్వల అమీనాపురం,సప్పిడి గుట్ట మహమూద్ పట్నం,తౌర్య తండా,భూక్య రాం తండా గ్రామాలు గతంలో నెల్లికుదురు మండలంలో నుండి కేసముద్రం మండలంలో విలీనం కాబడిన నారాయణపురం,పిక్ల తండా, క్యాంపు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు ప్రాథమిక చికిత్స కోసం నెల్లికుదురు మండలంకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఈ మేరకు కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనికి మార్చి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించేలా ప్రజల దూర భారాన్ని దృష్టిలో ఉంచుకొని కేసముద్రం పీహెచ్ లో విలీనం చేయాలని జిల్లా వైద్యాధికారిని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి బి.రవి రాథోడ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# మంచిర్యాలలో వందే భారత రైలు పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ వంశీ మంత్రి వివేక్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

మంచిర్యాలలో సోమవారం వందే భారత్ రైలును పచ్చజెండా ఊపి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రికి ఎంపీకి డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిపాలి డివిజనల్ రైల్వే మెంబర్ అను మాస శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. వందే భారత్ రైలు మంచిర్యాలలో ఆగడంతో ప్రజలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గనులలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకం -జి.ఎం లు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**




గనులలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర చాలా కీలకమని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని వివిధ గనులలో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లకు పన్నెండు రోజులపాటు 30 మందికి స్థానిక ఎం.వి.టి.సి. నందు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రతతో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ప్రమాదాలు జరుగ కుండా సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుజీత్, ఎస్.ఇ.శ్రీనివాస్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గంలో మనము నడవాలి - ఆర్జి-3 జి యం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**

ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జిఎం కార్యాలయం నందు సోమవారం 'ఇంజనీర్స్ డే' నిర్వహించడం జరిగింది. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు.వారి నిరాడంబరత, భారత జాతి అభివృద్ధికి చూపిన అంకిత భావం వలన వారికి భారతరత్న బిరుదు లభించింది.మన రాష్ట్రం లో మూసి నది వరదల నివారణ ఆయన పనితనమే.ఆటోమేటిక్ వరద గేట్ ల వ్యవస్థ తో బాటు అనేక సివిల్ ఇంజనీర్ పనులే గాక ఆర్దిక పరమైన ఉత్తమ సలహాలను జాతి అభివృద్ధికై అందించారు విశ్వేశ్వరయ్య.గ్రామాలలో అనేక ఆవిష్కరణ లు జరుగుతున్నాయి, వారంతా ఇంజనీర్లే, మనం కూడ జాతి అభివృద్ధి కి మన వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ బాను ప్రసాద్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, అధికారులు రాజేంద్ర కుమార్, చంద్ర శేఖర్, రాజారెడ్డి, ఉదయ భాస్కర్, రాజేశ్వరి, లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం రైతులకు యూరియా పంపిణీ చేయాలి.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :-**

ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం నారాయణపురం గ్రామ రైతులకు యూరియా పంపిణీ చేయాలని సోమవారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ కి గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ తో పాటు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇటీవల యూరియా పంపిణీ విషయంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉంటేనే యూరియా బస్తా ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారని, సాగులో ఉన్న మేము పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నాం ఎంజాయ్మెంట్ సర్వే చేశారు ఎంజాయ్మెంట్ సర్వే ఆధారంగా మా గ్రామ రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా నారాయణపురం రెవెన్యూ పరిధిలో సాగులో ఉన్న ప్రతి రైతుకు యూరియా అందేలా చొరవతీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోత్ వెంకన్న, గుగులోత్ మంగీలాల్, ధారావత్ బీమా , ధరావత్ రమేష్, గుగులోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా ధర్నాకు సంఘీభావం తెలిపిన రిటైర్డ్ సింగరేనీయులు



**రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**

ఆల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో కలకత్తా లో జరుగుతున్న మహా ధర్నాకు సంఘీభావం తెలుపుతూ, రామగిరి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో రిటైర్డ్ సింగరేనీయులు భారీ సంఖ్యలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేనీయుల అధ్యక్షులు గౌతమ్ శంకరయ్య, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య గౌడ్, జవహర్, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, ట్రెజరర్ వంగరాజసమ్మయ్య, పాముల శేషు, మొండయ్య, జగదీశ్, ఐలయ్య, సలీం, రాజేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, నాగన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే 8ఇఎన్సి కాలనీ కమిటీ ఆధ్వర్యంలో రంగిశెట్టి వెంకన్న, మాసపత్రి రవీందర్, పడాల యాదగిరి మరియు కమిటీ సభ్యులు కూడా హాజరై మహా ధర్నా విజయవంతం కావాలని సంఘీభావం వ్యక్తం చేశారు.

# శుభ్రత లేని అమీనాపురం పాత గ్రామపంచాయతీ



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్**

:-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం పాత గ్రామపంచాయతీ శుభ్రత లేక ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు.సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో విలీన గ్రామంలోని అమీనాపురం గ్రామపంచాయతీని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ పాత అమీనాపురం గ్రామంలో స ప్పిడుగుట్ట గ్రామపంచాయతీ, అమీనాపురం చెందిన వితంతువులు, వృద్ధులు, వికలాంగులు, లో పాటు సామాన్య ప్రజలు అమిన పురానికి చెందిన ప్రాత గ్రామపంచాయతీ దగ్గర పెన్షన్స్ మరియు రేషన్ బియ్యం తీసుకోవడానికి వస్తుంటారని తెలిపారు. కానీ అక్కడ ప్రదేశంలో ఎప్పుడు కాలుజారి కింద పడతాము తెలియని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# శుభ్రత లేని అమీనాపురం పాత గ్రామపంచాయతీ



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం పాత గ్రామపంచాయతీ శుభ్రత లేక ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు.సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో విలీన గ్రామంలోని అమీనాపురం గ్రామపంచాయతీని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ పాత అమీనాపురం గ్రామంలో స ప్పిడుగుట్ట గ్రామపంచాయతీ, అమీనాపురం చెందిన వితంతువులు, వృద్ధులు, వికలాంగులు, లో పాటు సామాన్య ప్రజలు అమిన పురానికి చెందిన ప్రాత గ్రామపంచాయతీ దగ్గర పెన్షన్స్ మరియు రేషన్ బియ్యం తీసుకోవడానికి వస్తుంటారని తెలిపారు. కానీ అక్కడ ప్రదేశంలో ఎప్పుడు కాలుజారి కింద పడతాము తెలియని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఏఐ వాడకం వల్ల పశుసంవర్ధక శాఖలో మెరుగైన ఫలితాలు

## ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పశు సంవర్దక శాఖ లో ఏఐ టూల్స్ వినియోగం పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -15 అక్షరం న్యూస్**

ఏఐ వాడకం వల్ల పశుసంవర్ధక శాఖలో మెరుగైన రోగ నిర్ధారణ మరియు చికిత్స సాధ్యం అవుతాయని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పశు సంవర్దక శాఖ లో ఏఐ టూల్స్ వినియోగం పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఏఐ టూల్స్ వినియోగించి తయారుచేసిన యాప్ లో పశువుల వివరాలను అప్డేట్ చేయడం ద్వారా ప్రతి పశువుకు సంతాన ఉత్పత్తి అధికంగా కావడానికి చేపట్టాల్సిన చర్యలు, వాటికి సకాలంలో అందించాల్సిన మందుల వివరాలు ఎప్పటికప్పుడు ఏఐ గుర్తు చేస్తుందని అన్నారు. మరియు పశువు మొక్క ఏద సకలం లో గుర్తించి కృతిమ గర్భ ధారణ చేసి మేలు రకమైన ఆడ దూడలను ఉత్పత్తి చేయవచ్చు. మరియు గర్భ కోశ వ్యాధులను గుర్తించి పశువులలో వచ్చే గొడ్డు మోతు తనాన్ని నివారించి పశు ఆరోగ్యాన్ని కాపాడవచ్చు.లిరాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ గా పశు సంవర్ధక శాఖ పరిధిలో క్యాటిల్ హెల్త్ మానిటరింగ్ ఇంటెలిజెన్స్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారులి. క్యాటిల్ సంబంధించి హెల్త్, ఇతర వివరాలను అప్ డేట్ చేస్తూ 9 నెలల కాలంలో ఈ యాప్ ను తయారు చేయడం జరిగిందని అన్నారు.మంథని నియోజకవర్గం లో మన పెద్దపల్లి జిల్లాలో ఉన్న 4 మండలాల పరిధిలో పైలెట్ క్రింద ఈ యాప్ ను అమలు చేసి మంచి ఫలితాలు సాధించామని అన్నారు. పశువుల సంబంధించి సమాచారం ఎంత సేకరించి నమోదు చేయగలిగితే ఏఐ టూల్స్ అంత మెరుగ్గా పని చేస్తాయని అన్నారు.పశుసంవర్ధక శాఖ పరిధిలో ఏఐ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలని, పాడే రైతులతో చర్చించి మెరుగైన ఫలితాలు సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

అనంతరం లిఆరోగ్య వైద్య రేఖ అనే లోగోనులి ఆవిష్కరించారు.

అనంతరం సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. విజయ్ భాస్కర్, నీర్ సంస్థ సీఈవో జయ శంకర్,డా.రామ్ చందర్ , పశు వైద్య అధికారులు, గోపాల మిత్రులు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అంతా కమ్యూనిస్టులదే

## ఎజి నాగయ్య, (సిపిఐఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు)



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :-**

సిపిఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ సమావేశ%శీ% బొబ్బల యాకూబ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొనాగయ్య మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రష్యా నుండి చమురు దిగుమతి నిలిపివేయాలనే పేరుతో భారతదేశం ఎగుమతులపై 50 శాతం టారిఫులు (సుంకాలు) పెంచాడు.యూరోపియన్ దేశాలపై భారత ఎగుమతుల పై సుంకాలు 100 శాతం పెంచాలని ఒత్తిడి తెస్తున్నాడు, అమెరికా నుండి భారతదేశం లో దిగుమతులకు 11 శాతం సుంకాలు తగ్గించడం మన దేశంలో పత్తి రైతులు,కనీస మద్దతు ధర లభించక నష్టపోతారని,వ్యవసాయం సంక్షోభంలో పడుతుంది, రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయి.వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా మూతపడే ప్రమాదం ఉంది. దీనితో రైతులు,వ్యవసాయకార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి లభించక పోరాటంలోకి వస్తారని శ్రీలంక,బంగ్లాదేశ్, నేపాల్ పాలకులు చేసిన అవినీతి బంధుప్రీతి, కుంభ కోణాలతో ప్రజా వ్యతిరేకత పెరిగి తిరుగుబాటు చేసి పార్లమెంట్లు ముట్టడిస్తే, రాజీనామా చేసి ప్రాణాలు దక్కించుకోవడానికి పారిపోయారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలుఅమలు చేయకపోతే ప్రజలు తిరుగుబాటు తప్పదన్నారు.భూమికోసం భుక్తి కోసం వేట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి నిజాం నవాబు, అతని రజాకార్ సైన్యాధ్యక్షుడు కాశీం రజ్వి, ఉపాధ్యక్షుడువిస్నూర్ రామచంద్రారెడ్డి,ల అఘాయిత్యాలు ఆకృత్యాలను, ఎదిరించి దొరల గడీలను బద్దలు కొట్టింది, భూస్వాములను తరిమి కొట్టింది 4,500 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు, 10 లక్షల ఎకరాల భూములు పంచింది కమ్యూనిస్టులే ఎర్రజెండాలే తప్ప మరెవరు కాదన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించాలని చూస్తున్న మతోన్మాదులకు, ప్రజా పోరాటాలతో సరైన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పార్టీ నిర్మాణ బాధ్యులుఆకుల రాజు,జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శిగౌడిశాల వెంకన్న, నీరుటి జలంధర్,తాడబోయిన శ్రీశైలం,జల్లే జయరాజ్, కావాటి నరసయ్య,అల్లుగొండ సావిత్ర,జాటోత్ వెంకన్న, సోమరపు ఎల్లయ్య,చందా వెంకన్న, గూగులోత్ కేశ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రామగుండం నిర్మించడమే నా ధ్యేయం ఎమ్మెల్యే.. మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగరం నవ నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంఖు స్థాపన చేశారు. ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 186.50 లక్షలతో ఆర్ టి సి కాలనీ, కె సి ఆర్ కాలనీ , పద్మావతి కాలనీ , ఆర్ కె గార్డెన్స్ ఏరియా , మార్కండేయ కాలనీ , దుర్గా నగర్ , భవానీ నగర్ ప్రాంతాల్లో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు ఆడ్డగుంటపల్లిలో , ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 197.00 లక్షలతో రాజీవ్ నగర్ ,సంతోష్ నగర్ , ఇందిరా నగర్ , న్యూ మారేడు పాక , విట్టల్ నగర్ , భీముని పట్నం , మేడిపల్లి , ఆటో నగర్ , గోపాల్ నగర్ లలో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు యైటింక్ లైన్ కాలనీలో , జిల్లా నిధులు 100.00 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసే పనులకు అశోక్ నగర్ ( గోదావరి ఖని ) బాలికల పాటశాలలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తో కలిసి భూమి పూజ నిర్వహించి శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ సింగరేణి క్వార్టర్ల ఏరియా సంబందం లేకుండా పేద , మధ్య , ధనిక వర్గాల వారు , రిటైర్డ్ కార్మికులు ఎక్కువగా నివసిస్తున్న మార్కండేయ కాలనీ ప్రాంతంలో కనీస సదుపాయాలు లేని విషయం గుర్తించి ఎం ఎల్ ఎ గా ఎన్నికై న వెంటనే ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయించి వీధి వీధికి యు జి డి , సి సి రోడ్లు , నల్లా కనెక్షన్లు , వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింత అభివృద్ది చెందుతుందని అన్నారు. రామగుండం నగరం లో మార్కెట్ పెంచడమే ధ్యేయంగా రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు . రామగుండం ను ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే నగరంగా తీర్చి దిద్దడానికి కొత్తగా భారీ విద్యుత్ కర్మాగారాల ఏర్పాటు చేయడం జరగనుందని అన్నారు. విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాడానికి వైద్య , నర్సింగ్ కళాశాలలను అభివృద్ది చేస్తుండడంతో పాటు రూ 250 కోట్లతో ఇంటిగ్రే టెడ్ పాట శాల నిర్మాణం , పి జి సెంటర్ ను విశ్వ విద్యాలయ స్థాయికి పెంచే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు . ఇప్పటికే ఎం సి ఎ, ఎం బి ఎ కోర్సుల కొరకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సింగరేణి ఆసుపత్రిలో క్యాత్ లాబ్ ఏర్పాటు చేయించి హృద్రోగ చికిత్స కోసం అత్యవసర పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెల్ల వలసిన అవసరం లేకుండా ఇక్కడే వైద్య చికిత్స అందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. అందరికీ అన్ని రకాల వ్యాధులకు వైద్య%శీ% అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి లో మరో రెండు భవన బ్లాకులు సిద్దం చేయిస్తున్నామని అన్నారు. గోదావరి ఖని నుండి సెంటెనరీ కాలనీ వరకు నాలుగు వరసల రహదారి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని అన్నారు. సుమారు రూ 20 కోట్లు వెచ్చించి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. బాలికల పాటశాల లో విద్యార్థులకు అవసరమైన డైనింగ్ హాల్ తో పాటు ప్లే గ్రౌండ్ కూడా అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామీలను అన్నీ తీరుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డి ఇ లు షాభాజ్ , శాంతి స్వరూప్ , జమీల్ , ఎ ఇ లు మీర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎం ఇ ఓ జింక మల్లేశం , తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , శంకర్ నాయక్ , సాగంటి శంకర్ , కొలిపాక సుజాత , పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , శమంత , బాలికల పాటశాల అధ్యాపక సిబ్బంది ,నాయకులు , విద్యార్థులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

## ..... అదనపు కలెక్టర్ డి.వేణు -మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్**



జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలగురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఆర్డిఓ పెద్దపల్లి గంగయ్య, పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గంలో మనము నడవాలి

## - ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ప్రముఖ సివిల్ ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రామగుండం 1 ఏరియా జియం ఆఫీసులో సోమవారం "ఇంజనీర్స్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆర్.జి 1 ఏరియా జిఎం శ్రీ డి.లలిత్ కుమార్ విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య గారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వారి నిరాడంబరత, భారత జాతి అభివృద్ధికి చూపిన అంకిత భావం వలన వారికి భారతరత్న బిరుదు లభించినదని, బ్రిటిష్ వారు సైతం ఆచర్యపోయే విధంగా వారి యొక్క ఆలోచనలు, ప్రతిభ ఉండేదని, ఇప్పుడున్న ఇంజనీర్లు వారిని ఆదర్శంగా తీసుకొవాలని కోరారు. మన రాష్ట్రంలో హైదరాబాద్ నందు మూసి నది వరదల నివారణకు గొప్ప మార్గ దిశా నిర్దేశకులు అని ఆటోమేటిక్ వరద గేట్ ల వ్యవస్థలతో బాటు అనేక సివిల్ ఇంజనీర్ పనులు మరియు నూతన ఆలోచన విధానముతో మార్గ దిశనిర్దేశముగా పలు జటిల సమస్యలు ఎదురైనపుడు ఉత్తమ సలహాలను జాతి శ్రేయస్సు మరియు అభివృద్ధి కొరకు అందించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు చిన్న గ్రామాలలో కూడా అనేక ఆవిష్కరణ చేపట్టారు వారిని స్ఫూర్తిగా తీసుకోని మనం కూడ నీతిమంతంగా జాతి అభివృద్ధికి మన వంతు పాత్ర నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ రమేష్, చిలక శ్రీనివాస్, అధికారులు శివ నారాయణ, రామదాస్, రమేష్, రవీందర్ రెడ్డి, వర ప్రసాద్, సాయి ప్రసాద్,మల్లేష్, సాంబశివ రావు,అశోక్ రావు, హనుమంత రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై మాజీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

**- చేతకాని మాటలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- తెల్లవార ముందుకే చెప్పులు పట్ట పాసుబుక్కులతో క్యూలైన్లు**

**- పంట చేతికి వచ్చే సమయానికి యూరియా దొరకకపోవడంతో అన్నదాత అవస్థలు**

**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)**

మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గ సమస్యలపై సోమవారం బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..... గ్రామాల్లో రైతులకు యూరియా అందక నియోజకవర్గం అస్తవ్యస్తమైందని అత్యదిక వరి సాగు చేసే మానకొండూర్ నియోజకవర్గంపై స్థానిక ఎమ్మెల్యేకు ముందు చూపు ఎందుకు లేదో అర్థంకావడం లేదన్నారు.యూరియా కోసం పోలీస్ స్టేషన్ లో టోకెన్లు పంచే దౌర్భాగ్యం స్థితిలో మానకొండూర్ నియోజకవర్గం ఉందని, బిఆర్ఎస్ నాయకులపై నిందలు వేసే ముందు గ్రామాల్లో యూరియా కోసం రైతుల క్యూలైన్లను పరిశీలించాలని, అభివృద్ధిపై గొప్పగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతుండగా వరికోతకచ్చే సమయమైనా యూరియా కోసం వరిపైరును క్యూలైన్లలో పెట్టే పరిస్థితి వస్తుందేమోనని భయంగా ఉందన్నారు.రెండు మూడు రోజులు పడిగాపులు కాస్తున్నా యూరియా అందక రైతులు ఇబ్బంది పడుతుంటే టాటా ఏసిలు, డిసిఎంలలో వందలాది యూరియా అక్రమంగా బయటకెలా వెళ్తుందని, క్యాంపు కార్యాలయం నుండి ఆదేశం లేనిదే 50 బస్తాల యూరియా తరలింపుకు సిబ్బంది సిద్ధమయ్యారా టోకెన్లు తీసుకున్న రైతులకు ఇవ్వకుండా యూరియాను బ్లాక్ లో అమ్ముతారా అని ప్రశ్నించారు.యూరియా కోసం కట్టిన లైన్లలో ఒక్క కాంగ్రెస్ నాయకుడు లేదని అయినా వాళ్ళకు యూరియా ఎక్కడినుండి వచ్చిందని ప్రశ్నిస్తూ పచ్చునూరులో ఎమ్మెల్యేకు చెందిన పదహారెకరాల పంటకు యూరియా ఎలా వచ్చిందని ఎమ్మెల్యేకు, ఎమ్మెల్యే అనుచరులకు మాత్రమే యూరియా కొరత లేదని రైతులే ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. రైతులకు అనుసంధానంగా ఉన్న సహకార సంఘాల్లోని చైర్మన్ల పదవి కాలం పొడిగింపు విషయంలో ఎమ్మెల్యే రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నిస్తూ యూరియా ఇవ్వమన్నందుకు ఓ డైరెక్టర్ పై కేసులు నమోదు చేయించాడని మండిపడ్డారు.కమీషన్లపై ఉన్న శ్రద్ధ యూరియా పంపిణీపై ఎందుకు లేదని,మట్టినమ్ముకుంటూ ఊర్లను బొందల గడ్డ చేస్తున్నాడని కొత్తపల్లిలో ఇసుక తీసేందుకు ఎమ్మెల్యేకు 30కోట్లు ముట్టాయని ఆరోపించారు.రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఇపటికైనా యూరియాపై సమీక్షలు నిర్వహించాలని లేదంటే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేయక తప్పదని ఎమ్మెల్యేను రసమయి హెచ్చరించారు.మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని దర్నా అన్న విషయంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ..... ఇసుక లారీ డీకోని మృతి చెందిన మద్దికుంటకు చెందిన సురేష్ కుటుంబానికి క్రాంట్రాక్టర్ ఇచ్చిన 5లక్షల సోమ్మును కూడా ఎమ్మెల్యే వదలలేదని, తన అన్న చనిపోతే దశదినకర్మకు ఖర్చులకు నియోజకవర్గ కార్యకర్తలతో వేలకు వేలు పెట్టించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి అదే విధంగా సురేష్ కుటుంబానికి నష్టపరిహారం ఎందుకు ఇప్పించలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేతో కాకుంటే సురేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు బిఆర్ఎస్ సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేస్తూ పేదోల్ల ఉసురు మంచిది కాదని సురేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి,రామంచ గోపాల్ రెడ్డి, పిట్టల మధు, వెంకటస్వామి, రాజేందర్ రెడ్డి,రాయికంటి కిరణ్,సుదగోని సదయ్య గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# తుమ్మలబట్టి లో పిఆర్పిఎఫ్ 217 బి ఎన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్




**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 15/ అక్షరం న్యూస్/**

కుంట రేంజ్ లోని అత్యంత మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన తుమ్మల బట్టి గ్రామంలో డి ఐ జి ఆపరేటర్స్ ఆధ్వర్యంలో సివిల్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా 217 బెటాలియన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ను డాక్టర్ అమితవ సాహూ సి ఎం ఓ శ్రీ నీర్ సింగ్ మీనా 2 ఐ సి ఆపరేటర్స్ శ్రీ సంగీత్ కుమార్ ఓ సి ఎఫ్ కోయ్ సారథ్యంలో మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని బాలికలకు సైకిళ్లను మహిళలకు చీరలను పురుషులకు రేడియోలు దుప్పట్లను పంపిణీ చేశారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్ లో పిఆర్పిఎఫ్ ఎప్పుడూ ముందంజలో ఉంటుంది.

# వినాయక చవితి చందాలతో పేదవారికి కుట్టు మిషన్ అందజేసిన విద్యార్థులు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వచ్చిన విఘ్నేశ్వరుని డబ్బులతో విద్యార్థుల పుణ్యకార్యానికి పూనుకున్నారు. గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ లో వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలు నిర్వహించారు. వచ్చిన విఘ్నేశ్వరుని డబ్బులతో ఒక కుట్టు మిషన్ కొనుగోలు చేశారు. విలేజ్ రామగుండంలో నివాసముండే ధర్మాజీ స్వరూప అతి చిన్న వయసులో రెండు సంవత్సరాల క్రితం ఆక్సిడెంట్ లో భర్త చనిపోగా చిన్న పాపతో ఒంటరిగా జీవనం సాగిస్తుంది. ఈ విషయం తెలుసుకొని ఆమెకు ఉపాధి కొరకు కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వరరావు, హెచ్ఎం ఎస్.జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# ప్రమాదకరంగా మారిన కల్వర్ట్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని శివాలయం నుండి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల వెళ్లే దారిలో మల్లయ్య కుంట నుండి నీలకంఠ చెరువు వరకు ఉన్న కాల్వపైన సుమారు 30 సంవత్సరాల క్రితం చిన్న వంతెన నిర్మించడం జరిగినది. దానిపై ఇరువైపులా ఇనుప వాటితో గ్రిల్స్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రస్తుతం ఆ వంతెన పై ఒకవైపు గ్రిల్స్ పూర్తిగా లేకపోవడం,, ఇంకోవైపు అంతంత మాత్రమే ఉండడం ఎవరైనా వాహనదారులు యాదమరిసి వచ్చేది ఉంటే కాలువలో పడే ప్రమాదం ఉంది. వంతెన పై ఉన్నటువంటి గ్రిల్స్ చెడిపోయి సుమారుగా 15 సంవత్సరాలు దాటి వస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఈ వంతెన అనేది గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గరలో ఉండడం గమనార్హం నిత్యం వంద లాది మంది వస్తూ పోతూ ఉన్న ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని పరువులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు గాని, ఎవరైనా స్పందించి దానిపై గ్రిల్స్ వేసి వాహనదారులను, సైకిల్ పై వెళ్లే వారిని రచించిన వారు అవుతారని పలువురు కోరుకుంటున్నారు.

# గోపాల మిత్రుల జిల్లా కమిటీ ఎన్నిక



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గోపాలమిత్ర జిల్లా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు గోపాలమిత్ర జిల్లా నూతన అధ్యక్షుడిగా కల్వల శ్రీనివాస్ పటేల్, కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు దీనికి జిల్లాలోని మొత్తం 43 సమక్షంలో ఎన్నిక జరిగిందన్నారు ఉపాధ్యక్షులుగా తిరుమల్ రాజేశం, మంద మల్లేశం, కుంబాల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా మీసాల తిరుపతి సహాయ కార్యదర్శులుగా కుంట కుమార్, శ్రీపతి ఉమా మహేష్, కోశాధికారి పంజాల సురేష్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎండి పకురుద్దీన్, మెరుగు కొమురయ్య, మడక శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్, నారేడ్ల రాములు మరియు జిల్లా గోపాల మిత్రుల పాల్గొన్నారు

# అంబేద్కర్ ప్రపంచ మేధావి



## -అంబేద్కర్ - పూలే ఆశయ సాధనలో బహుజనులు ముందుకు సాగాలి..!

## -అంబేద్కర్ కు పుట్టిన నాటి నుండి నేటి వరకు అవమానలే..

## -అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడు

## రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**

డా, బాబా సాహెబ్ అంబేద్కర్ - మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధనలో బహుజనులంతా ముందుకు సాగాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, ఏఐఏవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్యలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో కలిసి ప్రారంభించి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ చిన్న మారుమూల పెంచికల్ పేట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కోసం ఇన్ని ఆంక్షల.. ఇన్ని ఇబ్బందుల.. ఇక్కడ 144 సెక్షన్ పెట్టాలనే ఆలోచన రావచ్చునా.. అని ప్రశ్నించారు. అందుకే డా, బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టింది మొదలు భారత దేశానికి ఇంత గొప్ప రాజ్యాంగాన్ని అందించినప్పటికి కూడా ఈ అవమానాలు తప్పలేదు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఈ పరంపర కొనసాగుతూనే ఉన్నదన్నారు. ఇవేమి కొత్తకాదు.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించి తీరుతామని పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విగ్రహ కమిటీ సభ్యులకు, ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ ఇక్కడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ అభినందనలు తెలియజేశారు.

అంబేద్కర్ గొప్పతనం ఏమిటంటే... చాలా మంది అనుకుంటారు.. ఎస్సీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన నాయకుడని వారి కోసమే పాటు పడిన నాయకుడన్నారు. తర తరాలుగా వివక్షకు గురవుతూ.. అంటరానివారిగా.. మనిషిని మనిషిగా గుర్తించలేనటువంటి పరిస్థితుల్లో వారికి ఈ సంఘంలో సమానమైనటువంటి గౌరవం దక్కాలని మొట్ట మొదటి సారిగా ఆలోచించిన నాయకుడు, సామాజిక వేత్త డా, బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ పై నిజంగానే ఎస్సీ, ఎస్టీలకు వారికి ప్రేమ ఉంటుందా అంటే తప్పకుండా ఉంటుందన్నారు. ఈ రోజు ఈ సమాజం గౌరవిస్తుందంటే.. అన్ని సమాన అవకాశాలు అందిపుచ్చుకున్నామంటే.. ఆ రిజర్వేషన్ ల ఫలితాంగానేనన్నారు.బారత రాజ్యాంగాన్ని కేవలం ఎస్సీల కోసం మాత్రమే రాయలేదు.. అందులో ఒక భాగం మాత్రమేనన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల వారి కోసమే భారత రాజ్యాంగం రాయడం జరిగిందన్నారు. ఈ విషయాలు బహుజనులు తెలుసుకున్నప్పుడు ఈ సమాజంలో సమూలమైన మార్పులు వస్తాయన్నారు. డా, బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఏమి చెప్పారంటే.. బీసీలు 52 శాతం, ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10 శాతం ఉన్నటువంటి మొత్తం 82 శాతం ఉన్నటువంటి బహుజనులు రాజ్యాధికారం రావాల్లన్నదే అంబేద్కర్ ఆకాంక్ష అన్నారు. అంబేద్కర్ ఇజాన్ని, పూలే వాదాన్ని కొన్ని రోజులు మాత్రమే తొక్కిపెట్టగలరు.. ఇది సాగేనాన్ని రోజులు సాగుతుంది.. తప్పా.. ఎల్లకాలం కొనసాగదన్నారు. బహుజనుల చేతుల్లో రాజ్యాధికారం ఉంటేనే కదా ఆ వర్గాలకు ఏమి కావాలో తెలిసేది.. ఆ న్యాయం జరిగేది.. ఈ వర్గాల వారు ఎంత కాలం అధికారంలో ఉన్న వారి దయా దాక్షాన్యాలపైన వచ్చే తాయిలాలు మాత్రమేనన్నారు. డా, బాబా సాహెబ్ అంబేద్కర్ కోరుకున్నది ఒక్కటే బహుజనులంతా రాజ్యాధికారణ కోసం అహుజను బిడ్డలందరు ఏకమై కొట్లాడాలన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఎవరు పెట్టాలి.. మాకన్నా ముందు మీరే పెట్టాలి కదా.. మరి ఎందుకు పెట్టాలెదని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక విధమైన ఆంక్షలు నడుస్తున్నాయని, సోషల్ మీడియాల్లో.. పోస్టులు పెట్టిన వారికి, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వర్గాల వారికి బెదిరింపులు కేసులు తప్పని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 21 నెల పాలనను పూర్తి చేసుకున్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏమిటి మీరు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. యూరియా కొత్త పై ప్రశ్నించిన.. ప్రజలకు ఇచ్చిన హామీలపై వివిధ వర్గాల వారు ప్రశ్నించిన పోలీసు నుంచి బెదిరింపులు తప్పని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో నెలకొనడం దురదృష్టకరమన్నారు. ప్రశ్నించిన వారికి బెదిరింపులు కేసులు పెడితే కాకుండా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సైతం ఆంక్షలు నిర్బంధాలు విధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:**

ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ల్ సి ఐ ఫ్ కోఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్ అధ్యక్షతన సింగరేణి అర్జీ త్రి ఏరియాలో విధులు నిర్వర్తిస్తున్న డీజియం సివిల్ ఇంజనీర్ రాజేంద్ర కుమార్ ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, దేశ నిర్మాణం, సమాజ అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలలో ఇంజనీర్లు పోషిస్తున్న పాత్ర అపారమైనది. ముఖ్యంగా సివిల్ ఇంజనీర్లు రహదారులు, వంతెనలు, నివాస గృహాలు, ప్రజా సౌకర్యాల అభివృద్ధి వంటి విభాగాల్లో విశేషమైన కృషి చేసి ప్రజలకు నిత్యవసర సౌకర్యాలను అందిస్తున్నారు. వారిని సన్మానించడం లయన్స్ క్లబ్ యొక్క గౌరవకరమైన కర్తవ్యంగా భావిస్తున్నాము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్లకు శాలువాలు కప్పి, స్వీట్ అందజేశారు. ఈ సందర్భంగా సన్మానిత ఇంజనీర్లు లయన్స్ క్లబ్ చేసిన గౌరవానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ లు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, బెల్లం శ్రీనివాస్ మరియు ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, కాంట్రాక్ట్ కార్మికుల వైస్ ప్రెసిడెంట్ ఉడత శంకర్, క్లబ్ సభ్యులు సదా రెడ్డి మరియు సింగరేణి ప్రాంతీయ అధికారులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు

# గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో యాజమాన్యం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల ఇటు యాజమాన్యం మరియు విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం వల్ల డిగ్రీ కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించలేక యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అదే విధంగా విద్యార్థులు వాళ్ళ పరీక్ష ఫీజులు, బుక్స్ ఇతర ఖర్చులకు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు ఆదివారం స్కాలర్షిప్ విషయంలో ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడం వల్ల అన్ని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిరవధిక బంద్ పాటిస్తామని సూచించారు అందుకు సోమవారం రోజున గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలియజేశారు

# కడియం కు...రాజయ్య బహిరంగంగా క్షమాపణ చెప్పాలి





## రాజయ్య నీచ చరిత్ర తెలియని వారెవ్వరు ఉండరూ -జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 15:**

నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకిత భావంతో అహర్నిషలు కృ షి చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిని పది కాలలపాటు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని కుర్చ పల్లిలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం నిర్వహించిన నిరసన ర్యాలీ ఒక వైపు, మరొక వైపు ఇదే గ్రామం నుండి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేపట్టిన పాద యాత్ర ప్రారంభం ఉండడం.. మండల కాంగ్రెస్ ఆద్వర్యంలోకుర్చపల్లి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పోగు కావడంతో కొద్దిసేపు గ్రామంలో ఉద్రిక్తత వాతావణం నెలకొంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామస్థులకు నచ్చజేప్పడంతో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజయ్య నీచ చరిత్ర తెలియని వారెవ్వరు ఉండరని, నీతి, నిజాయితీ, నిబద్ధతకు కట్టుబడి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కడియంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా నోరు అద పులో పెట్టుకుని.. హుందాగా మాట్లాడడం అలవర్చుకోవాలని.. లేనిచో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాద్యక్షుడు లింగాల జగదీష్చందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, తోటకూరి రమేష్ బాషమియా, పర్మ సిద్దేశ్, నారబోయిన కుమార్, రవీందర్ రెడ్డి, అబ్బాస్ మియా, మినుకూరి దేవేందర్ రెడ్డి, కావటి భాస్కర్, గాదె మహేందర్ రెడ్డి, నీలంయు వరాజ్, మహమ్మద్ ఇబ్రహీం, లోనే శ్రావణ్, రంగోజు ఈశ్వరయ్య, షబ్బీర్ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

## ... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-15 అక్షరం న్యూస్‌బీ**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత లిజిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీలి తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూలి ఓటర్ జాబితా 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 ల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య ,సురేష్, కలెక్టరేట్ ఈ పర్యవేక్షకులు విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంచార చేపల విక్రయ వాహనంతో మంచి ఉపాధి

**మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే**



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 15(అక్షరం న్యూస్) సంచార చాపల విక్రయ వాహనం ద్వారా మంచి ఉపాధి మరియు మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చన కు ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 10 లక్షల రూపాయలతో 60% సబ్సిడీ పై మంజూరైన సంచార చాపల విక్రయ వాహనాన్ని సోమవారం ఎలిగేడు మండలం శివపల్లె ఎమ్మెల్యే నివాసంలో సంచార చేపల వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూచేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం అని దాని ద్వారా సరఫరా సులభతరం అవుతుందని దీని ద్వారా చాపలు ఎక్కడ ఆర్డర్ పెట్టిన అక్కడికి తీసుకువెళ్ళి ఇచ్చే ప్రక్రియ ఈ వాహనం ద్వారా కొనసాగుతుందని ఈ తరుణంలో మంచి నాణ్యమైన చాపలు లబ్ధిదారులకు . చేరుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య రంగానికి మరియు ముదిరాజ్ కులస్తులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. డిఆర్డిఏ ద్వారా అనేక వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం ఉందని దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ సిట్ల శ్రీనివాస్, పిట్టల ఎల్లయ్యపల్లె మాజీ సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ చిట్ల రాము ముదిరాజ్ పని సుదర్శన్ ముదిరాజ్ డి ఆర్ డి అధికారి రవి, మత్స్య శాఖ అధికారి నరేష్ తో పాటు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 18న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చెయ్యండి

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/15 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

ఆంధ్రలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకర ణను నిరసిస్తూ జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) వ్యవస్థాపక అధ్య క్షులు,మాజీ న్యాయ మూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరగనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేబీపీ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు.సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే కూటమి ప్రభుత్వ కపట నాటకాలను బహుజన సమాజం ఎండగట్టాలన్నారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వైద్య విద్యార్థుల జీవితాలతో ఆటలాడటం సమంజసం కాదన్నారు.ఆంధ్రాలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ పరంగా సంక్రమించిన రిజర్వేషన్లు భవిష్యత్తులో ఎత్తివేసే కుట్రలో భాగంగా 12ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తుందని దీన్ని తిప్పి కొట్టాలని అందులో భాగంగా జేబీపీ జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ చేయనున్న మహాధర్నా కార్యక్రమమనికి వందలాది మంది హాజరు కావాలని,కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం 6గంటలకు కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుండి భారీ వాహన శ్రేణితో ర్యాలీగా విజయవాడ ధర్నా చౌక్ వద్దకు బయలుదేరడం జరుగుతుందని తెలిపారు.ధనుంజయ్,బాబీ,మురళి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**మీ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్:

హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట, కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో వివిధ కారణాలవల్ల మృతి చెందిన కుటుంబాలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం పరామర్శించారు. నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి రమేష్ అమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బూజునూర్ లోని స్వామి, చేరాలు కుటుంబంతో పాటు విష్ణు, సరిగమల రమేష్ కుటుంబాలను మరిపెల్లిగూడం లో బండారి రాజు తండ్రి రాజయ్య కుటుంబాలను పరామర్శించారు. తమ పార్టీ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని, వారికి అన్ని విధాల సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట కే డి సి సి వైస్ చెర్మన్ పింగిళి రమేష్ , మాజీ ఎంపీపీ సరిగోముల పావని వెంకటేష్, చొక్కా రంజిత్, బిఆర్ఎస్ నాయకులు పి సత్యనారాయణ రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నీ భార్య పిల్లలను ఎక్కడున్నారో తెలియదు

**ఎమ్మెల్యే ను విమర్శించే స్థాయినిది కాదు ప్రేమ్ సాగర్ రెడ్డి**



ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 15(అక్షరం న్యూస్) సురేష్ రెడ్డి మొదలు నీ భార్య పిల్లలు ఎక్కడ ఎలా ఉన్నారో చూసుకో ఎమ్మెల్యేని విమర్శించే స్థాయినిది కాదు అని ఘాటు విమర్శ చేసిన మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఓదెల మండల కేంద్రం లో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మూలప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతఆదివారం గొట్టేముక్కుల సురేష్ రెడ్డి ఏదైతే అవగాహనా లేక పెద్దోళ్లను విమర్శలు చేస్తె నేను పెద్దోన్ని ఐపోతా అనే భ్రమలో తెలిసి తెల్వక రాజకీయ విమర్శ విమర్శలు చేయడం తగదని అసలు నీ నీ కుటుంబ సభ్యులు ఎక్కడున్నారు ఫస్ట్ తెలుసుకోమని ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి నీది కాదని ఘాటు విమర్శ చేశారు,అసలు విదేశాలలో వుండే సురేష్ కి ఈ ప్రాంతం రైతన్న కష్టాలు ఎం తెలుసు, ఈ నియోజకవర్గంలో ఎన్ని ఎకరాలు సాగులో వుంది దానికి సాగునిరు ఎంత అవసరం, యూరియా ఎంత మోతదు ఎస్తారో తెల్వదు నువ్వా విజ్ఞన్నాను అనేది.నువ్వు వున్నా పార్టీ బీజేపీ రైతలకు యూరియా సరఫరా చేసేది కేంద్రం నీకు ఏమన్నా రైతుల పట్ల ప్రేమ ఉంటే కేంద్ర మంత్రుల దగ్గరకి పోయి యూరియా తెచ్చి మాట్లాడు.

నీకు ప్రత్యేకంగా చెప్పేది, నువ్వు తెల్సుకోవాల్సింది ఏమిటంటే సురేష్ కేంద్రం రాష్టానికి ఇవ్వాలిసిన వాటా మొత్తం ఇవ్వకున్నా రైతు బంధావుడు గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు లిశ్రీ చింతకుంట విజయరామణలి రావు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి,

ఈ రాష్టం లోనే పెద్దపల్లి నియోజకవర్గం నికి సరిపడ యూరియా తెపించ్చినాడు., ఎదో తన ఉనికిని కాపాడుకోవడానికి, తాను ఈ నియోజకవర్గం లో ఒక రాజకీయ నిరుద్యోగిని అని చెప్పుకునే ప్రయత్నం లో ఈ మాటలు మాట్లాడాడు ఇకనైనా ఈ పిచ్చి ప్రేలాపన మానుకోకపోతే కాంగ్రెస్ నాయకుల చేతిలో పిచ్చి ఒదిలించడం ఖాయం అని హెచ్చరించారు....,

ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల ముండయ్య బోడకుంట శంకర్ బైరి రవి గౌడ్ దొడ్డి శంకర్ సామ శంకర్ చింతం కుమార్ స్వామి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిసేటి రాహుల్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యుత్ కాంగ్రెస్ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీకుటుంబ సభ్యులు, పాల్గొన్నారు....

# సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులే

**బైకు ర్యాలీ కార్యక్రమంలో కోడం స్వామి**



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 15(అక్షరం న్యూస్)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట%శీ%తో బిజెపి కి ఎంత మాత్రం సంబంధం లేదు...

సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరించే కుట్ర. చేస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు.. ఓదెల మండలం కనగర్తి గ్రామం నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ ఓదెల సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి మాట్లాడుతూతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర సాయుధ పోరాటానికి రావినారాయణ రెడ్డి మద్దుమ్ మొయినొద్దీన్, బద్దం ఎల్లారెడ్డి అరుట్ల కమలాదేవి అరుట్ల రామచంద్ర రెడ్డి దొడ్డి కొమురయ్య ల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,దున్నే వాడికి భూమి కావాలని జాకీర్దారులు జమీందారులకు వ్యతిరేకంగా ప్రజల్ని విముక్తి చేయడం జరిగిందనీ అన్నారు. సాయిధ పోరాటానికి అనువంత సంబంధంలేని బిజెపి-ఆర్ఎస్ఎస్ ఈరోజు తెలంగాణ సాయుధ పోరాటాన్ని కూడా వారి చరిత్రగా మలుచుకోవడంలో ఇంతకంటే నీతిమాలిన రాజకీయాలు ఈ దేశంలో లేవని అన్నారు. స్వాతంత్రోద్యమంలో వీరికి సంబంధం లేదు కానీ దేశభక్తులుగా చలామణి అవుతూ రాజ్యాంగాన్ని సవరిస్తూ దేశ ఐక్యత ను విచ్ఛిన్నం చేసే బిజెపి కుట్రని ప్రజలు గమనించాలని అన్నారు.భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రజలకు ఎప్పటికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లికించదగినదని అన్నారు. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించడం విచారకరమని అన్నారు.ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణం చేయడం జరిగిందన్నారు. దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవాడిదే భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమరవీరులను స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు.

తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 17 వరకు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఓదెల మండల సహాయ కార్యదర్శి తాళ్ల పెల్లి రమేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి పల్లె గట్టయ్య సూత్రాల స్వామి పెరిక లక్ష్మణ్ సమ్మెట నాగేంద్ర లక్ష్మీరాజ%శీ% తాళ్లపల్లి వెంకటరాజు తాళ్ల పెల్లి ఓదెలుతదితరులు ఓదెల మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది తదనంతరం పోత్క పెల్లి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతనలేదు

- అదరగొట్టి బ్రతుకుతున్నారు.
- విద్యార్థి లోకం బలిపీఠం ఎక్కినట్టు ఉంది.
- విద్యావ్యవస్థ ఖతం అయిపోతున్నట్టు ఉంది.
- 9 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయి.
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థుల పరిస్థితి కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్టు ఉంది.
- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు చేతలకు పుంతరలేదని అదరగొట్టి బ్రతుకుతున్నారని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటించిన ఈటల రాజేందర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతన లేదని. రెసిడెన్షియల్ స్కూలలో విద్యార్థులు అస్వస్థకు గురవడానికి కారణం ప్రభుత్వమే. డైట్ చార్జీలు సకాలంలో చెల్లించడం లేదని, రాష్ట్రంలోయూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. ఈ ప్రభుత్వానికి ముందు చూపులేదు. మానిటరింగ్ లేదు అని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్మెంట్ అందడం లేదు.గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు.. కొత్త ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. సంవత్సరానికి దాదాపు 3 వేలకోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ ఖర్చు అవుతాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజులు చెల్లిస్తుంది అవి అందుతున్నాయి కానీ.. గత నాలుగేళ్లుగా.. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మాత్రం చెల్లించడం లేదని,9 వేల కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయని,ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు కాబట్టి విద్యార్థుల దగ్గరే ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ తో చదువుకుంటున్నారని తల్లిదండ్రులు అనుకుంటే..ఫీజులు కట్టాలనే పిడుగు లాంటి వార్త వల్ల వారు కట్టలేకపోతున్నారు. దీని వల్ల పై చదువులకు వెళ్లాలి అనుకున్న విద్యార్థులు, విదేశాలకు వెళ్ళాలి అనుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

దీనితో పాటు సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో డైట్ చార్జీలు 6 నెలలుగా ఇవ్వడం లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చారు.చదువుకునే విద్యార్థులకు 5 లక్షల రూపాయలు కార్డు ఇస్తామన్నారు. బీసీలకు ప్రతి విద్యార్థికి మొత్తం ఫీ రియంబర్స్మెంట్ ఇస్తామన్నారు. కానీ కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుగు పోయినట్టుగా విద్యార్థులు ఎవరికి ఫీజు రీయింబర్స్మెంట్లో అందడం లేదు. మేధాశక్తిని చంపేస్తున్నారు, నిర్వీర్యం చేస్తున్నారు ఇది సరికాదు. ప్రభుత్వాలు మారినా పాత బకాయిలు కట్టాలి కదా. నేను గట్టిగా మాట్లాడితే ద్వేషిస్తున్నానని విమర్శిస్తున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న వేదనను తొలగించాలి అన్నారు.

వందల సంఖ్యలో ఇంటర్మీడియట్, డిగ్రీ, ఎంబీఏ, ఇంజనీరింగ్ కాలేజీలు మూతపడ్డాయి. ఉన్న కాలేజీలు నడవడం లేదు. జీతాలు ఇవ్వలేకపోతున్నారు. విద్యార్థి లోకం బలిపీఠం ఎక్కినట్టు ఉందన్నారు. వెంటనే విద్యార్థులకు విద్యార్థులకు చెల్లించవలసిన బకాయిలను మొత్తం చెల్లించాలని బిజెపి ఎంపీ గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని రాజేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం కారణంగానే యూరియా కొరత ఏర్పడుతుందని ఎంపీ రాజేందర్ అన్నారు. ఒక్క సీజన్ కంటే ముందే యూరియా కోసం డిడిలు కట్టి యూరియాను ట్రాన్స్పోర్ట్ చేసుకోవాలని స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలని అందులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాజేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వలనే తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిద్దాం

- గ్రామగ్రామానికి పక్కాగా పక్కా రహదారులు నిర్మాణం జరుగుతుంది
- గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యం
- ప్రజల సంక్షేమ, అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నా
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.4.29 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/15 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: ప్రజలకు కావాల్సిన వైద్యం, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం, కోరుకొండ, లోతువాగు, ప్రశాంతి నగర్, శేషగిరినగర్, తెలగారమవరం పంచాయతీల పరిధిలోని పలుగ్రామాల్లో రూ.4.29 కోట్ల ఎస్ సి పి, ఎన్ఆర్ఈజిఎస్ పథకాల్లో మంజూరైన నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సావాల సభల్లో కూనంనేని మాట్లాడారు. పల్లె రహదారులు, గ్రామాల అనుసంధాన రహదారులు, ప్రధాన రహదారుల నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించి దశలవారీగా నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. రహదారుల సౌకర్యం మెరుగు పడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, ప్రతి గ్రామం, పంచాయతి కేంద్రాలలో హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతి కార్యాలయాలు, కమ్యూనిస్టుయి హాళ్లు, ప్రభుత్వ సేవాకేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, అభివృద్ధి నిధులు రాబట్టేందుకు ఏ అవకాశం వచ్చినా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరుగుతోందన్నారు. శంకుస్థాపనలు జరిగిన పనులు నాణ్యతా ప్రమాణాలతో పదికాలాలపాటు ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణాలు జరగాలని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, పనులను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలుసైతం పనులపై ద్రుష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నునవత్ గోవిందు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, వీరబాబు, హన్మంతరావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, కాంగ్రెస్ పూణె%శీ% శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, అమ్మ సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/15 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో సీతారాం పట్నంలో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ సాబిర్ పాషా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఆయన రాసిన రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపట్నం యువత, మహిళలు, పాల్వంచ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం కేవలం దానం మాత్రమే కాదు ప్రాణాలను రక్షించే గొప్ప సేవ

**ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ ద్వారా 100 మందికి రక్త సహాయం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగడెం/15 సెప్టెంబర్ /అక్షరం న్యూస్: ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవా కార్యక్రమాల్లో ముందుండే ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఇప్పటి వరకు 100 మందికి పైగా రక్తదానం ద్వారా సహాయం అందించడం జిగిందని ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ అధ్యక్షులు అస్మధ్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం అందించి అనేక ప్రాణాలను రక్షించిన ఈ సంస్థ, సమాజంలో మానవత్వాన్ని చాటిస్తోంది. సంస్థ సభ్యులు స్వయంగా రక్తదానం చేయడమే కాకుండా, డోనర్లను సమకూర్చడం, హాస్పిటల్లతో సంప్రదింపులు జరిపించడం వంటి బాధ్యతలు సైతం చేపడుతున్నారు. రాబోయే రోజుల్లో మరింత మందికి సహాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ సంస్థకు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ అధ్యక్షులు అస్మద్ మాట్లాడుతూ రక్త దానం కేవలం దానం మాత్రమే కాదని ప్రాణాలను రక్షించే గొప్ప సేవ అని ,ఒక్క రక్త దానం అనేక రోగులకు ప్రాణ దాతగా మారుతుందని, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, గర్భధారణ సమయంలో మాతృమృత్యు నివారణకు ఎంతో అవసరమని, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఇది సేవా భావనను పెంపొందిస్తుందని, అన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో, కానీ శస్త్ర చికిత్స సమయాల్లో రక్తం అవసరమైన వారు, ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ 9010144557 కు గానీ ఆర్గనైజేషన్ సభ్యులు నదిమ్, అఫ్రోజ్, శివ రామ కృష్ణ, రజాక్, ఖదీర్, సాజిత్, ఆసిఫ్, లక్కీ, హర్ష, సోహైల్ ను సప్రదించాలని కోరారు.

# అంగన్వాడిలతో పెట్టుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కూడా పడుతుంది

- సీఐటీయూ నేతలు దొడ్డ రవి, కె సత్య, భూక్యా రమేష్ హెచ్చరిక.
- అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద భారీ ధర్నా నిర్వహించిన అంగన్వాడీలు .
- ఆరు గంటల పాటు కొనసాగిన ధర్నా..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/15 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ,ప్రీ ప్రైమరీ స్కూల్ లను అంగన్వాడీలోనే కొనసాగించాలని ఎఫ్ఆర్ఎస్ పద్ధతిని రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై అంగన్వాడి టీచర్ల అంతా కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్, సహాయ కార్యదర్శి కే సత్య ,జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీల దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్నటువంటి అంగన్వాడి సమస్యలు, సెంటర్లకు రావాల్సినటువంటి పెండింగ్ బిల్లులన్నీ తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫీడింగ్ కోసం ఎఫ్ ఆర్ ఎస్ స్కీమును తీసుకొచ్చి అనేక ఇబ్బందులు పెడుతున్నారని వారు అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ స్కీమును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నెట్వర్క్ లేని సెల్ ఫోన్ ఇచ్చి డేటా అంతా ప్రతిరోజు పంపాలనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్లకు 5 జి ఫోన్స్ ఇవ్వాలనిఇవ్వాలని డిమాండ్ చేశారు . దసరా సెలవులు కూడా వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు .కరెంటు సామాన్లకి పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని , కొన్ని సెంటర్లకు కిరాయిలు ఇంకా చెల్లించలేదని వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. క్రచ్ సెంటర్లు తీసుకువచ్చి అదనపు పని భారాన్ని మోపి పొమ్మనలేక పొగ పెట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. అంగన్వాడి సెంటర్లపై అదనపు భారాలు మోపి ఆ సెంటర్లన్నీ ప్రైవేటు యాజమాన్యాలకి అప్పజెప్పే విధంగా అంగన్వాడీలనే రద్దు చేసే విధంగా అంగన్వాడీలను రద్దు చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని వారు విమర్శించారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు. నేడు మినిస్టర్లు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతితులలో కలిసి ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు అందజేసి అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడుతున్నామన్నారు. తక్షణమే పరిష్కరించకుంటే సెప్టెంబర్ 25 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కోశాధికారి కళావతి, జిల్లా గౌరవాధ్యక్షులు రాజ్యలక్ష్మి, జిల్లా నాయకురాలు శైలజ, రత్నకుమారి, కే శైలజ, భాను, రమ్య, చుక్కమ్మ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డు కలిగి ఉండాలి

**బిఎన్ఆర్ కేఎస్: ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 15/ అక్షరంన్యూస్:కార్మికులు తప్పనిసరిగా లే బర్ కార్డు కలిగి ఉండాలని బిఎన్ఆర్ కే ఎ స్ ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ అన్నారు సోమవారంఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని బిందర్ లో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఎల్లారెడ్డి మండల పట్టణానికి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జ రుగుతుందని తెలిపారుతప్పనిసరిగా ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలని సంఘానికి అనుసంధానంగా సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని అన్నారు కార్మికుల సమస్యలను సంఘనాయకుల దృష్టికి తీ సుకెళ్లిపరిష్కరించుకోవాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ మండలిని ప్రైవే ట్ పరం చేస్తున్నందున ప్రతి కార్మికుడు ఉ ద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపు ని చ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కా ర్యదర్శి ఎం నారాయణ కోశాధికారి ధ్యాన బోయిన శ్యామ్ కార్పెంటర్ అధ్యక్షుడు న ర్సింలు సీనియర్ నాయకులు ఉప్పరి సా యిబాబా బెల్దార్ తుకారాం రామాయం పేట అశోక్ తన్నీరు చిరంజీవి లింగంపేట్ మండల అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ కామా రెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# చెరువుకట్ట మరమ్మత్తు పనుల పరిశీలన



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 15/ అక్షరంన్యూస్:గత పక్షంరోజుల క్రితం కురి సిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డి మండల కేం ద్రంలోని తిమ్మాపూర్ చెరువుకు గండి పడ డంతో నీటిపారుదల శాఖ అధికారులు గ త రెండురోజుల నుండి చెరువుకు మరమ్మ త్తు పనులను చేపట్టారు సోమవారం ఎల్లా రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురు మ సాయిబాబా చెరువువద్దకు వెళ్లి పను లను పరిశీలించారు

ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ చెరువుకట్టమరమ్మత్తు ప నులను తొందరగా పూర్తి చేయాలని ఎమ్మె ల్యే మదన్ మోహన్ అధికారులను ఆదే శించినట్లు తెలిపారు ఆయన వెంట కాంగ్రె స్ పార్టీ నాయకులుకార్యకర్తలు గ్రామస్తు లు ఉన్నారు

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టిఎల్ఎం మేళ


**ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అమలు చేసిన ఎంఈఓ రాములు నాయక్**



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో మండల స్థాయి టిఎల్ఎం మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాన్ని మండల విద్యాధికారి కె. రాము నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సార్ల సంపత్ మాట్లాడుతూ"చక్రం తిప్పు - పదం చెప్పు" అనే టిఎల్ఎం ద్వారా విద్యార్థులు చాలా సులభంగా రెండు, మూడు అక్షరాల పదాలను చక్రం తిప్పుతూ నేర్చుకుంటారు. "పెన్సిల్ పట్టు - పదాలు చెప్పుబీ టిఎల్ఎం ద్వారా విద్యార్థులు వర్ణమాలలోని అక్షరాలను, సరళ పదాలను,గుణితాక్షరాలను, గుణితాలను ,గుణిత పదాలను, ఒత్తు అక్షరాలు, ఒత్తు పదాలను ,చాలా సులభంగా నేర్చుకుంటారు. "ఒత్తు పదాల పథకాలు"టిఎల్ఎం ద్వారా కృత్యాధార పద్ధతిలో బోధించడం వల్ల ఒత్తు పదాలు విద్యార్థులు నేర్చుకుంటారని తెలిపారు. మేళాలో తెలుగు సబ్జెక్టులో మొదటి స్థానంలో ప్రతిభ కనబరిచిన ఎస్ సంపత్ కు ప్రశంసా పత్రంను ఎంఈఓ కే రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూజునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాలతి మేడం, రాచపల్లి, సిరిసిడు, కనగర్తి జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, జగదీశ్వర్, రాజేంద్రప్రసాద్ మరియు ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే గోపి మండల స్థాయి టిఎల్ఎం మేళలో తెలుగు సబ్జెక్టులో మొదటి స్థానం సాధించినందుకు ఉపాధ్యాయులు ఎస్ సంపత్ ను అభినందించారు.

## రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో హిందీ దివస్



చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)

హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున చొప్పదండి మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్, రుక్మాపూర్ లో హిందీ దివస్ " ఘనంగా జరుపుకున్నారు. హిందీ భాష గురించి ప్రిన్సిపాల్, శేఖర్,హిందీ టీచర్, విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చినారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అందచేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ వితరణ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్15/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని మల్లయ్యపల్లి ప్రాథమిక పాఠశాలకు చెం దిన విద్యార్థులు ఉపాధ్యాయుల కోరిక మే రకుఈసిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర న్ పాఠశాలకు మైక్ సెట్ వితరణ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు విశ్వనాథం మాట్లాడుతూ పాఠశా లలో ఉదయం సాయంత్రం జరిగే ప్రార్థన కార్యక్రమంతో పాటు పాఠశాలలో జరిగే ప లు కార్యక్రమాలకుఈమైక్ సెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు అడిగిన వెంటనే పాఠశాలకు మైక్ సెట్ ను అందించి న చంద్రశేఖరన్ కు ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం ఉపాధ్యాయుడు సంతోష్ గ్రా మస్తులు ధన్యవాదాలు తెలిపారు

## హిందీ భాష జాతీయ ఏకత్వానికి ప్రతీక



చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)

స్థానిక చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో జాతీయ హిందీ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మోహన్ , మాజీ జెడ్పిటిసి సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య,జూనియర్ లెక్చరర్ కనకయ్య హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ అతిథులు గా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనుకయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్చుకుంటే విద్యార్థిని సాధారణ స్థాయి నుండి అసాధారణ స్థాయికి తీసుకెళ్లగలరని విద్యార్థులు కసితో చదవాలని అన్నారు.సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి తర్వాత గురువుల సాయంతో ఉత్తమ మార్గాలను ఎన్నుకొని ఎదగాలని అన్నారు.ఎంఈఓ మోహన్ ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు భావవ్యక్తీకరణకు హిందీ భాష అవసరమని అన్నారు .

ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భాష నేర్చుకోవాలంటే పట్టుదల జిజ్ఞాస ఉండాలని హిందీ భాష నేర్చుకుంటే దేశంలో ఎక్కడైనా జీవించవచ్చని అన్నారు.

హిందీ ఉపాధ్యాయులు జలీల్ గారి ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన హిందీ కృత్యాల గ్యాలరీని అతిథులు సందర్శించి ప్రశంసించినారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఆహుతులను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి .ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు జలీల్ , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తుల భయం బలహీనతే ఆయన పెట్టుబడి...

- భయపెడుతూ బతకడమే అతని లక్ష్యం..
- ఈ "చీడ పురుగు" ను ఎన్నేళ్లు భరించాలి....
- జమ్మికుంటలో ఒక వ్యాపారి పై జోరుగా చర్చ...



కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్ :జమ్మికుంట పట్టణం జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రం. ఇక్కడ మొదటి నుండి ఆర్య వైశ్యులు ఒక్కతాటిపై నిలబడి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ సంతోషంగా ఉంటున్నారు. చీమ కు కూడా హాని తలపెట్ట ని ఈ వ్యాపారులకు సాటి వ్యాపారే చీడపురుగుగా మారి వారి భయాన్ని బలహీనతల్ని అడ్డం పెట్టుకొని పరోక్ష దాడులకు దిగుతూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు. మొదటినుండి వివాదాస్పదుడిగా ఉన్న ఒక వ్యాపారి పై జమ్మికుంటలో చర్చ జరుగుతుంది. ఎవరైనా ఒక వ్యాపారి ఎదుగుతున్నాడు అంటే ఎలాగైనా సరే అతన్ని అనగదొక్కాలే అని ఆలోచనతో ఏదో ఒక రకంగా వారిని ఇబ్బంది పెట్టడమే ఈ చీడపురుగు లక్ష్యం. గొడవలకు దూరంగా ఉండే ఆర్యవైశ్యులు తమ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి ఇలాంటి పనులు చేయడం వారు తట్టుకోలేకపోతున్నారు. గతంలో చాలాసార్లు ఇతనికి ఎదురు తిరిగినప్పటికీ ఇతని క్రిమినల్ మైండ్ తో వారిని ఇబ్బందులకు గురి చేయడంతో మనకెందుకులే ఈ లొల్లి అంటూ సైలెంట్ గా ఉండడంతో ఆ ఆ చీడపురుగు వ్యాపారి మరింత రెచ్చిపోవడం మొదలుపెట్టాడు. కేవలం ఇంతకుముందు వ్యాపారులపై రెచ్చిపోయిన ఆ వ్యాపారి ఈ మధ్యకాలంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాడు. అక్రమ సంపాదన లక్ష్యంగా వ్యాపారస్తుల పైననే కాకుండా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ భూ కబ్జాలపై తన క్రిమినల్ బ్రెయిన్ ఉపయోగించి అమాయకులైన వ్యక్తులను అడ్డుగా పెట్టుకొని వారిచేత ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేపిస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఇతను చూపించే ఈజీ మనీ కోసం చాలామంది యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గత కొన్ని



రోజులుగా ఈ వ్యాపారి చేస్తున్న చేష్టలకు విసిగిపోయిన సాటి వ్యాపారులు అందరు కూడా ఇప్పుడు అంతర్గతంగా చర్చించుకుని ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఎన్నాళ్లు భరించాలి ఇలాంటి కీచకుడుని అనుకున్న వ్యాపారులు ఇక లాభం లేదనుకొని ఆదిలోనే అడ్డుకట్ట వేయకపోతే తీవ్ర నష్టం వాటిలే అవకాశం ఉందని అందరం కలిసికట్టుగా అతనికి తగిన బుద్ధి చెప్పాలని చర్చించుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే మీడియా కు కొంతమంది వ్యాపారులు తాము పడ్డ కష్టాలను బహిరంగంగా తెలుపుతున్నారు. ఆ వ్యాపారి చరిత్ర అతను చేసిన అక్రమాల గురించి వ్యాపారస్తుల నుండి పూర్తిస్థాయిలో విచారణ . చేసి త్వరలోనే ఆధారాలతో సహా ఆయన బండారం మొత్తం ప్రజలకు తెలిసేలా చేయాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు..

# అన్ని వ్యవస్థలో కన్నా విద్య వ్యవస్థ గొప్పది ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం లో తహసిల్దార్ దిరాజ్ కుమార్

ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 15(అక్షరం న్యూస్)

అన్ని వ్యవస్థల్లో కన్నా విద్య వ్యవస్థ గొప్పదని ప్రపంచానికి దిక్సూచి విద్య గురువులేనని తహసిల్దార్ దిరాజ్ కుమార్ అన్నారు ఓదెల విద్య వనరుల కేంద్రంలో ఉత్తమ గురువుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ హాజరయ్యారు ఈ సందర్భంగా29 మంది ఉత్తమ గురువులకు ఉత్తమ సేవ అవార్డులను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందించి ఘనంగా సన్మానించి మెమెంటోలను అందించారు ఈ సందర్భంగా తహసిల్దార్ దిరాజ్ కుమార్ మాట్లాడుతూ అన్ని వ్యవస్థలకన్నా విద్యావ్యవస్థ ఎంతో గొప్పదని పిల్లలకు తల్లిదండ్రులు జన్మనిస్తే ఆ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్ది ప్రపంచానికి పరిచయం చేయడం ఒక గురువుల గొప్పతనం అని అన్నారు ప్రపంచానికి దిక్సూచి గురువులని గురువులను గుర్తు చేస్తూ తన జీవిత లక్ష్యసాధనలో దారి చూపిన సైన్స్ టీచర్ని. ఎప్పటికీ మర్చిపోలేము అని అన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో టీ తిరుపతి మాట్లాడుతూ విద్య వృత్తిలో అన్ని వ్యవస్థల్లో విధులు నిర్వహించే ఉద్యోగులుగా తీర్చిదిద్దడం కేవలం విద్యావ్యవస్థ యొక్క గొప్పతనమేనని పలువురు ఉపాధ్యాయులు గురువృత్తి ని తన విద్యాభ్యాసం సమయం లో ఉపాధ్యాయులు వారిని ఎలా గైడ్ చేసారో తెలియపరిచారు. ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ ఓదెల మండలం లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యుడు ఉత్తములే అని వారి వారి పాఠశాల పరిధిలో ఉత్తమ సేవలు అందించి ఓదెల మండల విద్యార్థి




లోకాన్ని ఉన్నత విలువలు గల పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. మండలం లో మొత్తం 29 మంది ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు,శాలువాలు మరియు మోమెంటోలతో సత్కారం చేయడం నాకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు అనంతరంఓదెల మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రజాక మియా ని శాలువా తో సత్కరించారు.మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం గత 10 ఏళ్లలో ఇదే మొదటి సారి అని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయుల్లో కూడా శ్రమ కు తగ్గ గౌరవం అందడం సంతోషించ దగ్గ విషయం అని పొత్కపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సాంబయ్య ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఎంపీడీవో తిరుపతి కస్తూర్బా ఎస్ఓ జ్యోతి ,ఓదెల కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ ,పొత్కపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సాంబయ్య ,కొలనూర్ పాఠశాల హెచ్ఎం ఏసుదాసు , గుంపుల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ , ,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మరియు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## 10 వ వార్డు లో ఐమాస్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని 10 వ వార్డు లో మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజి సునీల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లోఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదిగా బత్తిని లచ్చయ్య ఇంటిదగ్గర ఐమాస్ లైట్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్15/ అక్షరంన్యూస్: జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డి మోడల్ పాఠశాలలో హిందీదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భం గా ప్రిన్సిపల్ గాంధీమాట్లాడుతూప్రతి ఏటా సెప్టెంబర్14న హిందీ దినోత్సవాన్నిజరుపు కుంటారని సెప్టెంబర్ 14న ఆదివారం రావడంతో ఈ కార్యక్రమాన్ని సోమవారం నిర్వ హించినట్లు తెలిపారు హిందీ భాషా ప్రజలను ఏకం చేస్తుందని అన్నారు అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమా లు అందర్నీ ఆలరించాయి ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బలవంతరావు ప్రియ దర్శిని లక్ష్మణ్ సింగ్ రాజశేఖర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



## గోడప్రతులు కరపత్రాల ఆవిష్కరణ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్15/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో బిజెపి మండ ల పట్టణ అధ్యక్షులు నర్సింలుఆగల్ దివిటీ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి రా ష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గోడ ప్రతులను కరపత్రాల ను ఆవిష్కరించారు అనంతరం పార్టీ చేప ట్టబోయే కార్యక్రమాలగురించిబిజెపి నాయ కులకు కార్యకర్తలకు వివరించారుఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ర వీందర్ రావు అసెంబ్లీకన్వీనర్ లింగారావు రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ కిసాన్ మోర్చనాయకులు గంగారెడ్డిజిల్లా నాయకు లు మహారాజుల మురళి మాజీ ఎంపీపీ న క్కగంగాధర్ ప్రధాన కార్యదర్శిలు కుచుల కంటి శంకర్ శ్రీను అశోక్ మహేందర్ ఉపా ధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్ కోశాధికారి గ జానంద్ సీనియర్ నాయకులు ఎస్ఎన్ రె డ్డి సతీష్ పేలాల రాములుయువనాయకు లు శివసాయిలు తదితరులు పాల్గొన్నారు

## సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం

**బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డే వేడుకలు..**




కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్:

సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణిలు అన్నారు. హుజరాబాద్ పట్టణంలో సోమవారం ప్రజాపిత బ్రహ్మకుమారీ స్ సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇంజనీర్లను పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు. దేశ అభివృద్ధికి ఇంజనీర్లు చేసిన కృషిని, వారు చేసిన సేవలను గుర్తించడమే ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, సంస్థ సభ్యులు రాజయ్య, ఈశ్వరయ్య, కొమురవెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని పలు కూడళ్లలో 21 లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ /15 సెప్టెంబర్ (అక్షరం న్యూస్)

2025 ఈవెంట్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న జరగనున్న దాండియా నైట్ దసరా ఉత్సవ అవార్డ్స్ 2025 పోస్టర్ ఆవిష్కరణ ప్రోగ్రాం సీఈవో దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగాచేశారు . ఈ కార్యక్రమం పండుగ ఉత్సాహం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో నిండిపోయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రసన్న కంజర్ల సీఈవో ఫౌండర్ ఉమెన్స్.భవ్య రెడ్డి బిబిఆర్ ఫౌండేషన్, సింధు ఆరుట్ల ఫౌండర్ సింధు హెల్పింగ్ సర్వీస్. డాక్టర్ చవన్ శ్వేత ఫౌండర్ చావనస్ స్కిన్ కేర్ క్లినిక్. పంకజ్ ఫౌండర్ జగదాంబ సారిస్. డాక్టర్ తిరునగిరి స్వామి సైంటిస్ట్. అనంతరంఅతిథులు మాట్లాడుతూ ఇటువంటి ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కొత్త తరానికి పరిచయం చేస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ డాండియా నైట్స్ హైదరాబాద్‌లో సాంస్కృతిక వైభవాన్ని చాటే అద్భుతమైన ఉత్సవంగా నిలుస్తుంది. దసరా ఉత్సవ అవార్డ్స్ ద్వారా సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు గౌరవం ఇవ్వబడుతుంది అని తెలిపారు.

# రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరా యం లేకుండా చర్యలు చేపట్టాం

- **విద్యుత్తు ఎస్ సి : శ్రవణ్ కుమార్: డి ఈ ఈ విజయ సారథి**
- **విద్యుత్ సమస్యలు సత్వరం పరిష్కరిస్తాం**
- **నీట మునిగిన పంట పొలాల పరిసర ప్రాంతంలో విద్యుత్ సమస్యలు తలెత్త కుండా నూతన స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నాం**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్15/ అక్షరంన్యూస్:ఇటీవల కురిసిన భారీ వర్షా లకుఎల్లారెడ్డి నియోజకవర్గంలోనిపోచారం ప్రాజెక్టుకుదిగువన ఉన్నమంజీరాపరివాహక ప్రాంతంలో ఉన్న పంటపొలాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడి రైతులకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్న నేపథ్యంలో రైతుల కువిద్యుత్ సరఫరాలోఅంతరాయం ఏర్ప దకుండాచూడాలని ఎమ్మెల్యే మదన్మోహన్ ఇచ్చిన ఆదేశాల మేరకువిద్యుత్ శాఖ అధి కారులు పనులనుయుద్ధ ప్రాతిపదికన కొన సాగిస్తున్నారుఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధి గల నాగిరెడ్డిపేట మండలంలోని వెంకంపల్లి గ్రామమంజీరాపరివాహక ప్రాంతంలోవిద్యు త్ అంతరాయంఏర్పడి రైతులుతీవ్ర ఇబ్బం దులు ఎదుర్కోవడంతో విద్యుత్ శాఖ అధి కారులు11కేవీ విద్యుత్ ను ప్రత్యేకంగా రై తుల పంట పొలాల వరకు రహదారి వెం బడి కొత్త లైన్లు వేసి విద్యుత్ సరఫరా చేస్తు న్నారుఈ క్రమంలో సోమవారం విద్యుత్ శాఖ ఎస్సి శ్రవణ్ కుమార్ఎల్లారెడ్డి డిఈఈ విజయసారథి పనులనునేరుగా పరిశీలిం చారు ఈకార్యక్రమంలో తాండూర్ కిచ్చన్న పేట ప్రాథమిక సహకార సంఘంఅధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి సిడిసి డైరెక్టర్ పీర్ రెడ్డిఏ డిఏ ఏఈ లైన్ ఇన్స్పెక్టర్ లైన్ మెన్ తది తరులు రైతులు పాల్గొన్నారు.....

# కలెక్టర్ ఆదేశించిన పాటించని కిందిస్థాయి అధికారులు మళ్లీ కలెక్టర్ దృష్టికి సమస్య



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 15(అక్షరం న్యూస్)

గతంలో ప్రజావాణిలో ఇచ్చిన సమస్యకు పరిష్కారం దొరకలేదని మళ్లీ ప్రజావాణి కార్యక్రమంలో సమస్యను పరిష్కరించాలని కోరిన వైనం స్థానిక వివరాల్లోకి వెళితే

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన రాచర్ల తిరుపతి తన గోడు తెలియజేస్తూ కలెక్టర్ దృష్టికి రాశారు. ఆయన వివరాల ప్రకారం, తాను 14-07-2025న ప్రజావాణి కార్యక్రమంలో (దరఖాస్తు నెం. పి డి 062/ఈ/2025/00017) ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాపై ఫిర్యాదు చేశానని, కానీ ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఫిర్యాదు అనంతరం తహశీల్దార్‌ను కలిసినప్పుడు వారు నిర్లక్ష్యంగా స్పందించి పై అధికారులకు సమాధానం ఇస్తానని, ఇక్కడికి రావద్దని హేళన చేశారని ఆయన ఆరోపించారు. అనంతరం సీనియర్ ఆఫీసర్ అజీమ్‌కు సమాచారం ఇచ్చినప్పటికీ, వారు రెవెన్యూ. ఇన్స్పెక్టర్ కి తెలిపానని తప్పించుకున్నారని, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నీహారికను సంప్రదించగా 'మాకు సంబందం లేదు, సమాధానం కలెక్టర్ ఆఫీసు నుంచే వస్తుంది' అని చెప్పారని ఆయన వెల్లడించారు.సంబంధిత అధికారులు కాలయాపన చేస్తూ, సమస్యను తిప్పుకుంటున్నారని ఆరోపించిన తిరుపతి, పందిల్ల శికం సర్వే నెం.720/4 భూమిని కలెక్టర్ పరిశీలించి, అక్రమ కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పిజి లో రాష్ట్ర స్థాయి 7వ ర్యాంకు సాధించిన వటానల్వార్ నికిత



మద్నూర్ /సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రానికి చెందిన వటానాల్వార్ నికిత పిజి ఇంట్రెస్ట్ టెస్టు ఫలితాలలో వృక్ష శాస్త్రా విభాగంలో రాష్ట్ర స్థాయి 7వ ర్యాంకు సాధించడం జరిగిందని తెలిపారు. బిచ్కుంద కెంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేసుకున్న విద్యార్థిని నికిత యొక్క నైపుణ్యాన్ని కళాశాల లెక్చరర్ల బృందం సభ్యులు కాలేజీలో ఘనంగా సన్మానం చేశారు. ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి రాష్ట్ర స్థాయి పిజి ఫలితాలలో ముగ్గురు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం తో అభినందించడం జరిగింది. 1) వృక్ష శాస్త్రం లొ వటానల్వార్ నికిత 7వ ర్యాంకు, 2) నేహాల్ - హిందీ విభాగంలో 54వ ర్యాంకు, 3) మౌలానా - హిందీ విభాగంలో 80 వ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తక జ్ఞానం తో పోటీతత్వ లక్షణాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. కళాశాల విద్యార్థుల పై ప్రత్యక దృష్టితో వారి జ్ఞాన అభివృద్ధి ని పెంచడం జరుగుతుందని తెలిపారు. ప్రవేటు కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలలో మంచి విద్యా విద్యార్థులకు అందించి వారి ఉజ్వల భవిష్యత్తును అందించడం జరుగుతుందని తెలిపారు. బిచ్కుంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించి నికిత వారి తల్లిదండ్రులు, కళాశాల పేరు ప్రాఖ్యతాను పెంపోదించడం జరిగిందని. మిగతా విద్యార్థులు నికితను స్ఫూర్తిగా తీస్కొని మంచి మార్కుల తో పాటు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కొరకు నిరంతరం లెక్చరర్ల బృందం సభ్యులు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మారుమల మద్నూర్ మండలనికి చెందిన వటానాల్వార్ నికిత తండ్రి వటానాల్వార్ ప్రకాష్ రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల ఉమ్మడి మండలాల ప్రజలు, బందు మిత్రులు లెక్చరర్ల బృందం సభ్యులు అభినందించడం జరిగింది. విద్యార్థినికి సన్మాన కార్యక్రమం లొ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశం, వృక్ష శాస్త్రా అధ్యాపకులు సచిన్, రమేష్, తోటి లెక్చరర్లు, విద్యార్థులు, విద్యార్థినియులు పాల్గొన్నారు.

# ఈ విజయం భారత్ సైన్యానికి అంకితం

## టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ ప్రకటన

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. ఈ విజయం పై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో బాధితులు, కుటుంబాలకు ఆయన నివాళులర్పించారు. భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని భారత్ ఆర్మీ ధైర్యసాహసాలకు అంకితం చేశారు. జట్టు ప్రదర్శన వారికి గర్వకారణంగా ఉంటుందని ఆకాంక్షించారు. "ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. సరైన సందర్భం, సమయాన్ని వెచ్చించి, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము."మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన మా సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాము. "వారు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఆశిస్తున్నాను. వారి ఆనందం కోసం మాకు అవకాశం దొరికినప్పుడల్లా మైదానంలో అలరిస్తూనే ఉంటాం" అని భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చేశాడు.సూర్యకుమార్ విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ గెలుపు దేశానికి " సంపూర్ణమైన రిటర్న్ గిఫ్ట్"గా అభివర్ణించాడు.పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిన భారత కెప్టెన్ జట్టును అద్భుతంగా నడిపించాడు. సూర్యకుమార్ 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, ఏడు వికెట్లు చేతిలో ఉండగా కేవలం 15.5 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్‌లో స్ఫూర్తిని నింపాడు. ప్రత్యర్థి ఎవరనేది సంబంధం లేకుండా, జట్టు కోసం ప్రతి మ్యాచ్‌ను గెలిచేలా సిద్ధంగా ఉండటం, ఫోకస్డ్‌గా స్థిరంగా ఉండటమే తమ ప్రాముఖ్యత అని భారత కెప్టెన్ నొక్కి చెప్పాడు.స్పిన్నర్ల పాత్రను హైలైట్ చేస్తూ, మిడిల్ ఓవర్లలో వారి చేసే పని ఆటకు టోన్‌ను మార్చేస్తుందని అన్నాడు. కుల్దీప్ యాదవ్ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉండటం వల్లే అద్భుతం చేయగలిగాడని ప్రశంసించాడు. భారత స్పిన్ త్రయం - కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన స్పెల్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఛేదించారు. వారిని 20 ఓవర్లలో 127/9కి పరిమిత చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ భారత్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు.బౌండరీలు, సిక్సరలుతో విరుచుకుపడ్డాడు. ఓ దశలో టాప్-ఆర్డర్ వికెట్లు పడిపోయిన తర్వాత కూడా, సూర్యకుమార్ యాదవ్ తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను సులభంగా విజయం దిశగా నడిపించారు. ఈ విజయం మైదానంలో విజయం కంటే ఎక్కువ. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చిన ఈ విజయం మెన్ ఇన్ బ్లూకు మరింత స్పెషల్ గా చెప్పవచ్చు. భారత్‌పై భారీ స్కోరు నమోదు చేయాలనే టార్గెట్‌తో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ వారి టాప్ ఆర్డర్ తడబడింది, మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు పడిపోయాయి. భారత్ బౌలింగ్ యూనిట్ మరోసారి ఆధిపత్యం చెలాయించింది. వికెట్లు తీస్తూ, డాట్ బాల్స్ వేస్తూ పాకిస్తాన్‌ను ఎక్కువ టైం సైలెంట్‌గానే ఉంచింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎక్కువ పరుగులు ఇవ్వకుండా క్రమం తప్పకుండా వికెట్లు తీసుకున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609